



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 14 ఆగస్టు 2025

పేజీలు 14


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి..




## - జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి

అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా నందలి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యఅధికారులతో తన కార్యాలయం నుండి జూమ్ ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రస్తుతము అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, అములు తీరును సునిచితంగా సమీక్షించడము జరిగినది. రాష్ట్రస్థాయి నుండి, చేపడుతున్న ఐవిఆర్ఎస్, సర్వే ద్వారా ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, మరియు, మందుల పంపిణీపై జిల్లాకు సంబంధించిన నివేదికను వైద్యాధికారులకు తెలియ పరుస్తూ, పలు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా వైద్యాధికారులు సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించా లని ఉదయం 9,గంటల, నుంచి సాయంత్రం, 4,గం టల వరకు ఆరోగ్య కేంద్రాల్లో ఉండి నూటికి నూరు శాతం , వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, మందుల పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇందులో ఏమాత్రం ఆలస్యం వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, 104, సంచార వైద్య సేవలు వాహనము నందు డాక్టర్ , సిబ్బంది తప్పక వెళ్లి,వైద్య సేవలు , ల్యాబ్ టెస్టులు, మందుల పంపిణీ జరిగేలా చూడా లని ఆదేశిం చారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ,, వర్షాకాలంలో దోమ కాటు వల్ల వచ్చు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దోమలు వృద్ధి మరియు దోమకాటు నివారణ చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుని వ్యాధి నివారణకు కృషి చేయాలి అని తెలిపారు అంతేకా కుండా కలుషితమైన నీటి వలన వచ్చు టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, కామెర్లు వంటి వ్యాధులు ప్రబలకుండా మీ ప్రాంతాలలో మంచినీటిని క్లోరినేషన్

మిగతా 2లో















# పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



అనంతపురం, మేజర్ న్యూస్ : పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమ ంత్తంగా ఉండవలసిన అవసరం ఉందని చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ కోఆర్డినేటర్ కొండప్ప తల్లిదండ్రులకి తెలియచేశారు. ఈ రోజు రాణినగర్ 4అంగన్వాడీ సెంటర్ పరిధిలో ఉన్న తల్లిదండ్రులతో సమావేశమై ప్రస్తుత సమాజములో పిల్లలు మొబైలుకి బానిసలుగా తయారై తల్లిదండ్రులను కూడా లెక్కచేయకుండా మాట్లాడే పరిస్థితి నెలకొంది అని తెలిపారు. పిల్లలు మొబైలు నందు ఏమి చూస్తున్నారు అని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని వాటి గురించి సున్నితంగా పిల్లలకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైసర్ విజయలక్ష్మి, యూత్ అంబాసిడర్లు సంజు, వర్ష,తాజ్, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు



కూడేరు, మేజర్ న్యూస్ : పోలీసులు వాహనాల బుధవారం తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిర క్షణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు.. ప్రతి రోజు మండల వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా ఈవిటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు.

# ఎస్సీలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా కాకుండా చూడండి



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : మండలంలోని జంతులూరు లో ఇల్లు లేని నిరుపేదలకు ఆ స్థలంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఎస్సీ ప్రజాసంఘాల నాయకులు చిన్న ఆంజనేయులు ,ఎమ్మార్పీఎస్ చంద్ర లు తహసిల్దార్ శ్రీధర్ మూర్తి కి బుధవారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ జంతులూరులో సెంట్రల్ యూనివర్సిటీ బెటాలియన్ పక్కన ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూముల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. 256 సర్వే నెంబర్లు ఉన్న ఎస్సీలకు స్థలాలకు కేటాయించిన భూమిని కాపాడాలని వీఆర్వోని కాపలాగా పెడితే వీఆర్వో భార్య పేరుతో భూమిని ఆన్లైన్లో ఎక్కించుకోవడం జరిగిందని తహసిల్దార్ దృష్టికి తెచ్చారు.వెంటనే సదర్ విఆర్ఓ పైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. అనంతరం. తహసిల్దార్ మాట్లాడుతూ 5 ఎకరాలు భూమిని సంరక్షిస్తామని అది పేదలకు ఇళ్లపట్టాలకే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రెవెన్యూ అధికారులతో కలిసి దళిత సంఘాల నాయకులు సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర ఉన్న ఐదు ఎకరాల భూమిని పరిశీలించి రాళ్లను పీకేశారు.త్వరలోనే ఈ భూమిని పేదలకు పట్టాలి ఇచ్చేలా చూడాలని కోరారు.

# బొలెరో వాహనాన్ని ఢీకొన్న కంటైనర్

## – ఒకరి మృతి.. పలువురు కూలీలకు గాయాలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిలువరాతిపల్లి వద్ద బుధవారం కూలీలతో వెళ్తున్న బొలరో వాహనాన్ని కంటైనర్ వాహనం ఢీకొంది. స్థానికులు తెలిపిన మేరకు.. ఓడిసి మండలం నుండి అన్నమయ్య జిల్లా ములకలచెరువు టమాట మార్కెట్ కు కూలీలతో బొలెరో వెళ్తోంది. తమిళనాడు నుండి కియా కంపెనీకి పెనుగొండకు వస్తున్న కంటైనర్ ఢీకొందని, 12 మందిలో, చర్చ్ ఫాదర్ దేవదాస్(40) మృతి చెందారు.వాహనం డ్రైవర్ జయరాం గాయాలయ్యాయి. అనంతరం విషయం తెలుసు కున్న ఎస్ ఐ ప్రతీప్ రాజ్ ఘటన స్థలానికి పోలీస్ సిబ్బందిని, 108లో గాయపడిన వారిని ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మాధ్యములో దేవ దాస్ మరణించినట్లు తెలిపారు. కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందజే స్తున్నట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి..

**మొదటి పేజీ తరువాయి**

పరిసరాల పరిశుభ్రత వంటి చర్యలు మున్సిపాలిటీ / పంచాయితీ శాఖల సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. అలాగే గర్భవతుల నమోదు ,: ఆశా కార్యకర్తలు , ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సాధ్యమైనంత ముందుగా గర్భవతులను నమోదు చేసి వారికి కావలసిన సేవలు అందించి హై రిస్క్ గర్భిణీలను గుర్తించి సత్వర సేవలు అందించడానికి కృషి చేయాలని సూచిస్తూ ఇకపై మాతృ మరణాలు, శిశు మరణాలు జరిగితే సహించబోమని హెచ్చరిం చారు క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పర్య వేక్షక ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి విస్తృతమైన ప్రచార కార్యక్ర మాలు చేపట్టాలని బాల్య వివాహాలను అరికట్టాలని , సరైన వివాహ



వయస్సు గురించి తల్లిదండ్రులకు తెలియజేసి టీనేజ్ ప్రెగ్నెన్సీ లను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండాలు రెప రెప లాడాలి

## – పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్

## – సింగిల్ విండో అధ్యక్షుడిగా జనసేన నరేష్ – ఘనంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం

అనంతపురం మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండాలు రెపరెపలాడాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్ర శేఖర్ అన్నారు. అమడగూరు మండలం మహమ్మదాబాద్ (జనసేన పార్టీ నుంచి )సింగిల్ విండో ప్రెసిడెంట్ నరేష్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త పత్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ , సింగిల్ విండో ప్రెసిడెంట్ బాబయ్య , అలాగే అమాడగురు జన సేన పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు , కూటమి తరపున మూడు పార్టీ ల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, పథకాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయ దుందుభి మోగిస్తాయని పత్తి చంద్రశేఖర్ అన్నారు.

# జాతీయస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీలుగా బొందలవాడ, యంగన్నపల్లి ఎంపిక

## – రెండు గ్రామాల సర్పంచులకు సతీసమేతంగా ఆగస్టు 15 ఢిల్లీకి రావాలని ఆహ్వానం

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కేంద్రజల శక్తి అభియాన్ అమలులో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో, జల సంరక్షణ పనులను మంచి ఫలితాలు సాధించడంతో జిల్లా లోని రెండు గ్రామ పంచాయితీలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేసినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి సలీం భాష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన గ్రామాలలో నార్పల మండలం బొందల వాడ గర్పంచ్) , గుత్తి మండలం యంగన్న పల్లి గ్రామ పంచాయితీ (సర్పంచ్) ఉత్తమ సర్పంచ్ లుగా జాతీయ స్థాయిలో నేషనల్ వాటర్ మిషన్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. నార్పల మండలం బొందలవాడ గ్రామ పంచాయితీ సర్పంచు అలం శిరీష , గుత్తి మండలం యంగన్న పల్లి గ్రామ పంచాయితీ సర్పంచు పి. భరత్ కుమార్ లను సతీ సమేతంగా ఆగస్టు 15 ఢిల్లీకు హాజరుకావాలని నేషనల్ వాటర్ మిషన్, డిపార్ట్ మెంట్ ఆఫ్ వాటర్ రీసోర్సెస్, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి అభియాన్ నుంచి ఆహ్వానం అందిందని పీడి తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న కూలీల బిల్లులు చెల్లించండి

## – వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు పనులు చేసి నెలలు గడుస్తున్న కూలీలకు బిల్లులు చెల్లించలేదని బిల్లులు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యా లయ హెచ్ఆర్ కు వినతి పత్రం అంద జేశారు. కూలీలకు రావాల్సిన బిల్లులు మంజూరు చేయకుం డా ఎం దుకు జ్యాప్యం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు వెంటనే కూలీలకు బిల్లులు చెల్లించేలా తీసుకోవాలని ఏ పక్షంలో ఆందోళన చేపడుతా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రైతన్నలకు అండగా ఇచ్చిన హామీల మేర కు అన్నదాత సుఖీ భవ పథకం యొక్క నిధులు ప్రతి రైతుకు తమ ఖాతాల్లో జమ చేశారు. అందుకు మద్దతుగా గురువారం పివిఆర్ ఫంక్షన్ హాల్ నుండి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే సంఘీభావ ట్రాక్టర్ ర్యాలీని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్య కర్తలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని మండల కన్వీనర్ రాజ శేఖర్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాలికను అత్యాచారం చేసిన నిందితుడు అరెస్టు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో నివాసముంటున్న బాలికను పనిమనిషిగా ఇంట్లో ఉంచుకొని పలుమార్లు అత్యాచారం చేసి,డబ్బులు ఇస్తానని చెప్పి, ఇంటి పని వంట పని చేయించుకుని, చేయించుకున్న పనికి కూడా డబ్బులు ఇవ్వకుండా పలుమార్లు అత్యాచారం చేసి మోసం చేసిన నిందితుడు విజయ్ చంద్రను మహిళా డిఎస్పి మహబూబ్బాషా ఫోక్సో కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు.

# లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

## – అధిక ధరల వ్యవహారంపై ఫైన్ విధింపు

అనంతపురం, మేజర్ న్యూస్ : గుత్తి రైల్వేస్టేషన్లో లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు నిర్వహిం చారు. ఆన్లైన్లో అందిన ఫిర్యాదు ఆధారంగా గుంతకల్లు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. దాడులలో భాగంగా అధిక ధరలకు కూల్డ్రింక్స్, బిస్కెట్లు విక్రయిస్తున్నట్లుగా



గుర్తించడం జరిగిందన్నారు. దీంతో లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం ఐదు వేల జరిమానాన్ని విధించారు. ఆన్లైన్ లో అప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు తాము ఎదుర్కొనే ఎలాంటి సమస్య పైన తమకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు.

## ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి

**చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : భారతదేశ ఔన్నత్యాన్ని, సమైక్యతను ప్రపంచానికి చాటి చెప్పి, దేశ ప్రజల్లో దేశభక్తిని రగిలించడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. బుధవారం మండలంలోని చాబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించగా సర్పంచ్ మల్లెల జగదీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైన సందర్భంగా ప్రతి ఒక్కరు దేశభక్తి భావాన్ని పెంపొందించుకునేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశలోనే దేశభక్తి , భావజాలాలను నిర్మించుకొని, దేశం పట్ల అంకిత భావంతో మెలగాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలతో గ్రామంలో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నీలకంఠ, మహమ్మద్ బేగం, రాజేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, రికార్డు అసిస్టెంట్ నాగరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీ రైతులకు 50% సబ్సిడీతో దాన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని పాడి రైతులకు ముఖ్యంగా ఎస్టీ రైతులకు 50% సబ్సిడీతో 20 మెట్రిక్ టన్నుల దాన అందుబాటులో ఉందని పశువైద్యాధికారి డాక్టర్ మంజునాథ తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ పాడి రైతులు ప్రత్యేకంగా ఎస్టీ రైతులు 50% సబ్సిడీతో దాన ఇవ్వడం జరుగు తుందనిఎస్టీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి మంజునాథ్ తెలిపారు.

## పంట పొలాల్లో నీటి నిల్వలు ఉంటే చీడపీడల బెడద

**విడపనకల్లు, మాలాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది**



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రం విడపనకల్లు, మాలాపురం గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన కంది పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో పెన్నయ్య మాట్లాడుతూ పంట పొలాల్లో దిగువ నీటి నిల్వలు ఉంటే చిన్నచిన్న కాలువల ద్వారా నీటిని బయటికి పంపాలని సూచించారు. దీంతో పంటకు ఎలాంటి చీడపీడలు ఆశించవని గుర్తు చేశారు. అదేవిధంగా సూక్ష్మ పోషకాలు నివారణకు ఫార్ములేషన్ నెంబర్ 4 వంటి సూక్ష్మ పోషకాల పోషకాలను పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రమేష్, షేక్షావలి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

**విడపనకల్లు తహసిల్దార్ రమాదేవి**



విడపనకల్లు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన ఖరీఫ్ పంటల వివరాలను వ్యవసాయ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు, గ్రామ సహాయకులు సమన్వ యంతో పూర్తిచేయాలని తహసీల్దార్ రమాదేవి సూచించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది తో కలిసి తహసిల్దార్ రమాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, ఈ పంట నమోదు, కౌలు రైతు గుర్తింపు కార్డు తదితర అంశాల పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య, ఉప తహసిల్దార్ చంద్రమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకండి

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గ 5 మండలాల ప్రజల చిరకాల వాంఛ అయిన అన్ని చెరువులకు బి టి పి జలాలు నింపడం, సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీ, అందులో భాగంగా గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో వారి వారి తహసీల్దార్ ఆఫీసులో ముఖా ముఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉంటుంది. అందరు మధ్యాహ్నం 2:45 గం.లకు హాజరు కావాలి. ఇందులో భాగంగా కుందుర్పి, శెట్టూరు మండలంలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పని చేయడం లేనందున ఈ మండలాలకు సంబందించిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాత్రం కళ్యాణదుర్గం ఆర్ డి ఒ ఆఫీస్ లో హాజరు కావాలని తెలపడం అయినది.

## మాదకద్రవ్యాల రహిత రాష్ట్రమే మనందరి లక్ష్యం

**-తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశం, రాష్ట్రం, సమాజం అభివృద్ధిలో ప్రధాన భూమిక యువతదే అని, అలాంటి యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల తమ జీవితం అంధకారం చేసుకోకుండా, మాదకద్రవ్య రహిత భారత దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించగా తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా పాల్గొని మాట్లాడారు. దేశాన్ని, రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు కృషి చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప, వీఆర్వోలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు పాలకులు తీసుకున్న భారత దేశ ప్రచారంలో మనందరం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో యువత పెద్ద ఎత్తున పాల్గొని దేశం తీసుకున్న సవాలును స్వీకరించాలని గుర్తు చేశారు. సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనందరం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, మార్పుకు మనతోనే నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ పక్రుల్లా, జూనియర్ అసిస్టెంట్ షఫీ, వీఆర్వోలు గోపాల్, పెన్నోబులేసు, ఉల్లిగన్న, షేక్షావలి, ఉల్లిగప్ప, అరుణ, చంద్రకళ, రాధమ్మ, వీఆర్ఏలు గణేష్, శారద, రవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలను సమానంగా గౌరవించేదే మన భారత దేశం

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు పట్టణం రైల్వే గ్రౌండ్ నుండి అజంతా సర్కిల్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఆదోని శాసన సభ్యులు పార్థసారధి, గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా రైల్వే గ్రౌండ్ నుండి అజంతా సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలు అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని వారందరికీ నా శతకోటి వందనాలు అని తెలుపుతూ అన్ని కులాలను అన్ని మతాలను సమానంగా గౌరవించే ఏకైక దేశం ప్రపంచంలోనే మన భారతదేశం అని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు మీ మీ ఇంటి పైన జాతీయ జండాను కట్టి దేశ భక్తిని చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారిణి**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల వ్యవసాయ కేంద్రం నందు మండల వ్యవసాయ శాఖ అధికారిణి వాసుకి రాణి మాట్లాడుతూ ఖరీఫ్ నందు పంట వేసిన ప్రతి రైతు తమకు చెందిన ప్రతి సర్వే నెంబర్ను ఈ పంట ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా భూసార పరీక్షల ఆధారంగా యూరియా వాడకం చేపట్టాలని స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులందరూ నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని సూచించారు. కత్తెర పురుగు నివారణ పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ స్ప్రేయర్ ప్రకృతి వ్యవసాయంపై రైతులందరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం నందు నగదు జమకాని రైతులు రైతు సేవా కేంద్రంలో గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని సూచించారు. వన్ బి కి ఆధార్ లింక్ తప్పుగా నమోదైన రైతులు వీఆర్వోను కలిసి సరి చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సూచి ంచిన ధరలకే ఎరువులను అమ్మాలని ఎరువుల దుకాణదారుల నిర్వాహకులకు హెచ్చరించారు. ప్రతి దుకాణం నిర్వాహకులు రికార్డులు తప్పనిసరిగా రాయాలని ఆదేశించారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలను పురుగు మందులు రైతులకు అందించాలని పేర్కొన్నారు. ఏదైనా తేడా అనిపించినా రైతుల నుంచి ఫిర్యాదులు అందిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం పాత పోలీస్ స్టేషన్ సమీపము నందు బుధవారం ఏఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో మద్యం మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పలు ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. మాదకద్రవ్యాలు, వాటి నుంచి కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు.అనంతరం అమూల్యమైన పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇస్మాయిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వెలిగొండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 14వ తేదీ (నేడు) తో ముగుస్తుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో రామకృష్ణుడు తెలిపారు. బుధవారం మండలంలోని వెలిగొండ గ్రామంలో ఏఓ రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పంటల బీమా, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌలు రైతులు సంబంధిత విఆర్ఓల నుంచి కౌలు రైతు గుర్తింపు కార్డులో పొందాలని సూచించారు. గుర్తింపు కార్డులు ఉంటేనే అన్నదాత సుఖీభవ కింద రూ.20వేల పంటల పెట్టుబడి సాయం అందెందుకు అర్హత ఉంటుందని చెప్పారు. ప్రతి రైతు తమ పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ పంట ప్రామాణికంగానే ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలకు అర్హత పొందుతారని రైతులకు మండల వ్యవసాయ అధికారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు సయ్యద్ షఫీ ఉల్లా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాంచజన్య పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: - ఈనెల 16 న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకను పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పి.ఎస్.శ్రీనివాసులు, కరెస్పాండెంట్ డి.ఎస్ నంద కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించినారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడు కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఉద్దేశించి చిన్నారులకు అత్యంత ఇష్టమైన పండుగ, తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణుడు, రాధిక వేషధారణ లతో ముస్తాబు చేసి శ్రీ కృష్ణుని లీలలను వివరిస్తారు. ప్రపంచ దేశాలలో కూడా నేడు భగవద్గీత విశిష్టత కొనియాడబడుతున్నది. మీరందరూ మంచి నడవడికను నేర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సర్వమత సమానత్వానికి మన దేశము ప్రతీకగా నిలుస్తుందని, వాటికి మూల స్తంభాలే పాఠశాలలో మీరు నేర్చుకుంటున్న విద్యా అని తెలియజేశారు. 200 మంది విద్యార్థులు కృష్ణుడు గోపికల దుస్తులతో రావడం వేడుకలకు కొత్త శోభను తెచ్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి , ఏ.వో .భాస్కర్ , సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శ్రీమతి శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - డాక్టర్ శంకర్ నాయక్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించి వారికి తగిన సలహాలు సూచనలు అందించామన్నారు.( వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణి మహిళలకు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, తరిమెల సర్పంచ్ ఓబులేసు ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఏన్ గ్రేసీ లలిత, సూపర్వైజర్ నాగమ్మ,చంద్ర శేఖర్ రెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్,స్టాఫ్ నర్స్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

### - ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలో పెన్నా నది ఒడ్డున వెలసిన అతి పురాతనమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలక మండలి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. పాలకమండలి చైర్మన్‌గా అడుసు మల్లి చంద్రమోహన్, కమిటీ సభ్యులుగా చెవ్వ రంగనాథరెడ్డి, కవిత, పార్వతి, రంజిత్, భారతి, రఘు, కో అఫీషియల్ మెంబర్ అర్చకులు శంకరయ్య శర్మ తో ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారాణికి ముఖ్య అథిధిగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎంతో పేరుగాంచిన పురాతన క్షేత్రమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ%శీ% అన్నారు. స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకలప్పన చేయాలని పాలకమండలి సభ్యలకు సూచించారు. గతంలో లాగా కాకుండా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు. అనంతరం నూతన పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తామని తెలిపారు.



# అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేపడతాం

- ప్రభుత్వం అందిస్తున్న అన్నిటిని లబ్ధిదారులకు అందేలా చూస్తున్నాం
- పనితీరు సరిగా లేని కార్యకర్తలకు మెమోలు జారీ చేస్తాం
- తల్లి పాలు వారోత్సవాలు విజయవంతం చేసాం
- కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక



కదిరి, మేజర్ న్యూస్: ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ పిడి ప్రమీల ఆదేశాల మేరకు ఇకపై ఐసీడీ ఎస్ ప్రాజెక్టు పరిధిలో ని ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీలు చేపడతామని కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక తెలి పారు. బుధవారం సిడిపిఓ రాధిక "మేజర్ న్యూస్" మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్స వాలను ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడంతోపాటు, తల్లులకు తల్లిపాల ఆవశ్య కతను వివరించడం జరిగిందని, ఈ కార్య క్రమం ద్వారా విస్తృతంగా అవగాహ న కల్పించి సక్సెస్ సాధించినట్లు సిడిపివో తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో వారోత్సవాలు నిర్వ హించినట్లు పేర్కొన్నా రు. ప్రాజెక్టు పరిధిలోని కదిరి అర్బన్, కదిరి రూరల్, తలుపుల, నంబుల పూలకుంట మండ లాల్లో తాను అతి త్వరలోనే పర్య టిస్తున్నట్లు వివరించా రు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించి కార్యకర్త పనితీరు సరిగా లేకపోతే వెంట నే మెమొలు జారీ చేయడం, ఆపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిడిపిఓ పేర్కొన్నారు. అంగన్వాడి కార్యకర్తల పనితీరును మరింత మెరుగుపరిచి లబ్ధి దారులకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టి కాహారం అందించేలా కృషి చేయడమే మా బాధ్యతగా సిడిపిఓ వివరించారు. రికార్డు లు సక్రమంగా నమోదు చేయాలని, తనిఖీల సమయంలో లబ్ధిదారుల నుండి ఫిర్యాదులు వచ్చినా కూడా కార్యకర్తలపై తక్షణ చర్యలు ఉంటాయని తెలియ జేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లు, చిక్కీలు, రాగి పిండి, కంది బేడలు, వంటనూనె, బియ్యం తదితర పౌష్టికా హారాన్ని అందజే యడం జరుగు తోందన్నారు. ఆహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉంటారని, అలాగే గర్భవతులు రక్తహీ నత బారిన పడకుండా ఉంటారని, మాతా శిశు మరణాలను అరికట్టవ చ్చని తెలి యజేశారు. ఆయా మండలాలలో ఉన్న ఐసిడిఎస్ సూపర్వై జర్ లు ఎప్పటి కప్పుడు అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయాలని సైతం ఆదేశించామని, పనితీరును పర్యవేక్షిం చడం జరుగుతోం దన్నారు. అంగన్వాడి కార్యకర్తలు స్వార్థంతో కాకుండా.. సేవా భావంతో పనిచేస్తే వారికి సైతం మంచి పేరు వస్తుందని సూచిం చారు. అందుకే ప్రతి కార్యకర్త విధుల ను బాధ్యతగా నిర్వహించాలని సమావేశాల్లో సైతం పేర్కొంటున్నట్లు తెలియజేశారు. అంగన్వాడి సేవలు మరింతగా లబ్ధిదా రులు ఉపయోగిం చుకోవాలనీ, ఏమైనా సమస్యలు ఉంటే తాము పర్యటిస్తున్న సందర్భంలో తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ప్రీస్కూల్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు, సామూహిక సీమం తాలు, గ్రాడ్యుయేషన్ డే అనేక కార్యక్ర మాలను నిర్వహిస్తు న్నామని, బాల్య వివాహాల నిర్మూలన మహిళల్లో చైతన్యం తీసుకురావడం జరుగుతోందని సిడిపిఓ వివరించారు. రానున్న రోజుల్లో అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## పర్యావరణ సమతుల్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### - తహసిల్దార్ ప్రతాపరెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి సమీపము నందు బుధవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డి మొక్కలు నాటారు. మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ సమతుల్యత లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ వెంబడి ఖాళీ స్థలం కబ్జాకు గురి కాకుండా ఉండేందుకు మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దృవ నారాయణ లైన్స్ క్లబ్ సభ్యులు రెవిన్యూ అధికారుల చేతుల మీదుగా మొక్కలు నాటించి, అనంతరం వాటికి ఇనుప కంచే వేయించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ధ్రువ నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక వైపు మొక్కలను పెంచుతూ, మరోవైపు చెట్లను సంరక్షిస్తూ పర్యావరణ సమతుల్యతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఉల్లాస్ అక్షరాంధ్రలో అందరూ భాగస్వాములవ్వాలి

### - వయోజన విద్య ఉప సంచాలకులు ఎస్. వెంకటేశ్వర్లు




**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంలో అందరూ భాగస్వాము లవ్వాలని వయోజన విద్య ఉప సంచాల కులు ఎస్. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం పుట్టపర్తి లో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో బుధ వారం ఉల్లాస్ అక్షరాంధ్ర ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వయోజన విద్యాశాఖ ఉప సంచా లకులు మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2023లో జిఎస్ డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాస్ట్ సర్వే ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాలో మొత్తం 3,75,876 మంది వయోజన నిరక్షరాసులు గుర్తించబడ్డారని తెలిపారు. వారిలో మొదటి విడతలో 93,886 మందిని ఈ సంవత్సరంలో అక్షరా సులుగా మార్చేందుకు సంబంధిత శాఖల సహకారంతో యాక్షన్ ప్లాన్ రూపొందిం చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యం మూడు సంవ త్సరాల్లో పూర్తి అక్షరా స్యత,రాబోయే మూడేళ్లలో ఈ మొత్తం 3,75,876 మందిని అక్షరాసులుగా మార్చి, జిల్లా ను రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలపడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం డిఆర్డిఏ డిపిఎం రామిరెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

**గత ఏడాది విజయాలు**

జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి జనా ర్ధన్ గౌడ్ మాట్లాడు తూ గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లాలోని 10 మండలాల్లో డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా 15,954 మందికి అక్షరాస్యత కల్పించామని తెలిపారు.

**రెండో విడత లక్ష్యాలు**

ప్రస్తుతం జరుగుతున్న రెండో విడత కార్య క్రమంలో డి ఆర్ డి ఎ 51,637 మంది, డ్వామా 9,389 మంది, మెప్మా 32, 860 మంది మొత్తం 93,886 మంది నిరక్షరాసులను గుర్తిం చామన్నారు.

**శిక్షణ, బోధన ప్రణాళిక**

ఒక్కో వాలంటీర్ టీచర్‌కు 10 మంది లెర్నర్ల కేటాయించా మని ఆగస్టు నుండి 2026 ఫిబ్రవరి 20 వరకు 100 గంటల తరగతులు నిర్వహిస్తామని డిడి తెలిపారు.రెండు ప్రాథమిక పుస్తకాలు, ఐదు మోడల్ పేపర్లు, ఫైనాన్షియల్, డిజిటల్, ఫంక్షనల్, లీగల్ లిటరసీపై శిక్షణ ఇస్తా మన్నారు. అనంతరం 2026 మార్చిలో ఎఫ్ ఎల్ యన్ ఎ పరీక్ష నిర్వహణ ఉంటుందని వయోజన విద్య ఉప సంచాలకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో వయోజన విద్య ఉప సంచాల కులు యస్. వెంకటే శ్వర్లు, డిఆర్డిఏ డిపిఎం రామిరెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈ ఓలు, ఏపీఎంలు ( డి ఆర్ డి ఏ ) , ఏపీఓలు (డ్వామా), సిఎమ్మె మ్ములు (మెప్మా), వయోజన విద్యా సిబ్బంది కె. సుధాకర్, జి. వెంకటరమణ, పి. రవీంద్రనాయుడు, ఎస్. పి. మధుసూదన, వి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ప్రవీణ్ రెడ్డి భేష్

## - చిన్ననాటి స్నేహితుల అండతో కంప్యూటర్లు వితరణ



పరిగి మేజర్ న్యూస్: ప్రజా సేవ లక్ష్యంగా ఎంచుకున్న తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ,జౌళి,టెక్స్టైల్ మంత్రి సవితమ్మ గారి స్ఫూర్తి దాయకంతో సేవమందిర్ లింగన్న పాఠశాలలో2, కొడిగెనహళ్లి సచివాలయం 1 ,పెద్దిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల1,పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1, గాను సుమారు 87 వేల రూపాయలతో నిధులతో ఐదు కంప్యూటర్లు బుధవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పలు కార్యాలయాలు విద్యాలయాల్లో సాంకేతిక పరంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని మా స్నేహితులకు తెలుపగ వారు వెంటనే స్పందించి తమ వంతు సాయంగా చెయ్యగా దానితో పాటు సొంతనిధులతో కంప్యూటర్లు కొనుగోలు చేసి పంపిణీ చెయ్యడం జరిగింది అన్నారు.ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు సమాజ సేవ కోసం తన వంతు సాయంగా ఎల్లప్పుడు ఉంటుందని ఆయన. సభ ముఖంగా చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, నారాయణ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి అరుణ,జూల రెడ్డి,శివ, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన



కొత్తచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని మైల సముద్రం గ్రామంలో బుధవారం డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష ఆధ్వర్యం లో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయవ్యాధి పట్ల తీసు కోవాల్సిన జాగ్రత్తలు, దీని బారిన పడిన వారి లక్షణాలు గురించి వివరించారు. రెండు వారాలకుపై బడి దగ్గు, గళ్ళ పడటం ఉదయము, సాయంత్రం జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగిం చడం మొదలగు లక్షణాలు ఉంటాయని అలాంటి వారు వెంటనే దగ్గరలోని డాక్టర్ను సంప్రదించాలని, వ్యాధిగ్రస్తుల కొరకు ప్రభుత్వం ఆరువేల రూపాయలు పౌష్టి కాహారం కోసం అందజేస్తుందని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది అనూష ,రాధ ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీకొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్ఎల్సీ కాలనీలో కొలువైన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం రెండవ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూలవిరాట్ కు సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలను నిర్వహించారు. మీద పుష్ప మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరిం చారు. పండితులు సత్యనారాయణ శర్మ అమ్మవారి అష్టోత్తర శతనామావళిలు పూజలను నిర్వహించారు. 108 మంది బ్రాహ్మణ ముత్తైదువలకు వడిబియ్యం ను అమ్మవారి తరుపున పుట్టింటి వారు చేస్తున్నట్లుగా కార్యక్రమాల్ని నిర్వహించారు. కార్యక్రమంలో విజయ్ కుమార్ చంద్రశేఖర్ బాబు ఆనంద్ కుమార్ కిషోర్ కుమార్ నాగప్రసాద్ రామకృష్ణ మల్లికార్జున సువర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో కూలిన ఇల్లు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నూరుద్దీన్ కాలనీలో మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షంతో ఇల్లు కూలి పోయింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంటి యజమాని సుభహాన్ కూలి పనులు చేసు కుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఉదయం పనులకు వెళ్లిన సమయంలో ఇల్లు కూలిపోయిందని కన్నీరు మున్నీ రయ్యారు. ఉండడా నికి ఇల్లు కూడా కూలిపోవడంతో ఏం చేయాలో దిక్కు తెలియని పరిస్థితుల్లో ఉన్నానని ఈ విషయం పై ప్రభుత్వం స్పందించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని బాధితుడు వేడుకున్నాడు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి కూలిన ఇంటిని పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌ను సన్మానించిన స్నేహితులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణను వారి మిత్ర బృందం సన్మానం చేశారు. బుధవారం డైరెక్టర్ ప్రవీణ,ఆమె భర్త గోపీనాథ్ రెడ్డి స్వగృహానికి వెళ్లిన మిత్రులు ఆనంద్, విశ్వనాథరెడ్డి,నాగేష్, గిరినాథ్ రెడ్డి, మహమ్మద్ ఖాన్, శ్రీనివాసులు, సత్య నారాయణ,శేఖర్ తదితరులు శుభా కాంక్షలు తెలిపి పూలమాలలు వేసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి మిత్రులు మాట్లాడుతూ తమ సహ చరుడు, చిన్ననాటి మిత్రుడైన గోపీనాథ్ రెడ్డి భార్య ప్రవీణ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ రెడ్డి మిత్ర బృందం, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తగిలి ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా..?

## - వర్షాలకు వంగిపోతున్న విద్యుత్ స్తంభాలు - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై గోట్లూర్ ప్రజలు ఆందోళన

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం నిరంకుశ వైఖరికి నిదర్శనం విద్యుత్ స్తంభాలు వంగిపోతున్న పట్టించుకోకపోవడమే. ఎక్కడైనా ప్రమాదం సంభవించి ప్రాణాలు పోతే గాని ముందుకు కదలని పరిస్థితిలో ట్రాన్స్కో అధికారులు ఉండడం పలువుని ఆందోళనకు గురిచేస్తోంది. ప్రధానంగా ధర్మవరం నియోజకవర్గం లో ఏ ప్రాంతానికి వెళ్లిన ఏ గ్రామానికి వెళ్లిన పట్టణంలో సైతం ట్రాన్స్కో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. చేతికి తగిలేలా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం విద్యుత్ స్తంభాలు వంగిపోయి నేల చూపు చూస్తున్న పట్టించుకోకపోవడం పలువురిని ఆందోళనకు గురిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పలు విద్యుత్ స్తంభాలు ఎప్పుడు పడిపోతాయో అన్న భయం ప్రతి ఒక్కరిలో నెలకొంది. దురదృష్టవశాత్తు విద్యుత్ స్తంభాలు రాత్రిపూట పడిపోయి వైర్ల ద్వారా విద్యుత్తు సరఫరా అవుతుంటే ఆ సందర్భంలో ఆ విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదాలు సంభవిస్తే ఎవరు బాధ్యులంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్తు బిల్లులు వసూళ్లలో ముందుండే అధికారులు సిబ్బంది నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడంలో మాత్రం ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారా అన్నది స్పష్టంగా తెలుస్తోంది.వీరి నిర్లక్ష్యం వల్ల ఎప్పుడు ఎక్కడ ట్రాన్స్కో వల్ల ప్రాణాలు పోగొట్టుకోవలసి వస్తుందోనన్న భయం ప్రతి ఒక్కరిలో నెలకొంది.





**గోట్లూరులో నేలచూపు చూస్తున్న విద్యుత్ స్తంభం...**

ధర్మవరం మండలం గొట్లూరు ప్రధాన రహదారికి అనుకుని ఉన్న ఓ విద్యుత్ స్తంభం గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నేల చూపు చూస్తోంది. మరో ఒకటి రెండు వర్షాలు కురిస్తే విద్యుత్తు స్తంభం వద్ద భూమి మెతకబారి పడిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభం పడిపోవడం ద్వారా విద్యుత్ వైర్లు ప్రధాన రోడ్డు పైన పడే ప్రమాదం ఉందని వీటివల్ల ప్రజలకు ప్రాణహాని కలగక తప్పదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు నిర్లక్ష్యం వీడాలి.... గొట్లూరు వాసులు**

విద్యుత్ అధికారులు సిబ్బంది తమ నిర్లక్ష్య వైఖరిని విడనాడి ప్రమాదాలు జరగకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల విద్యుత్ స్తంభాలు పడిపోయే ప్రమాదం ఉందని అటువంటి విద్యుత్ స్తంభాలు పూర్తిగా పడిపోయి ప్రాణాలు పోగొట్టుకోకనే ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా తమ ప్రాణాలను కాపాడిన వారు అవుతారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వాలిపోతున్న విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించకపోతే ట్రాన్స్కో కార్యాలయం వద్ద ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# మత్తు పదార్థాలకు బానిసై

# భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు

## - జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సూపరింటెంట్ అనిల్ - పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన, ప్రతిజ్ఞ





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యుక్త వయసులో విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లి ... భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సూపరింటెంట్ అనిల్ సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక 2020 వ సంవత్సరం ప్రారంభమై నేటితో ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నగరంలో రాజేంద్ర మునిసిపల్ హై స్కూల్, సాయి బాబా ఇంటర్ , డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల అవగా హన కార్యక్రమం, సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావం తుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ అనిల్ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. రాష్ట్రంలో 2020 వ సంవత్సరం నుండి మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రభుత్వం చిత్త శుద్ధితో చర్యలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మెడికల్, పోలీస్, ఈగల్ శాఖల ద్వారా జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. డా. వరదరాజులు, మత్తుకు బానిసైన పిల్లల తల్లిదండ్రులు వ్యయ ప్రయాసాలకు గురై పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో ఉన్నత చదువులు చదివించేందుకు స్కూళ్లకు, కాలేజీలకు పంపుతున్నారని తెలిపారు. ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించ బడుతుందని, పది సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. డ్రగ్స్ బారినపడి వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని తెలిపారు. కొంతమంది యువత తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ప్రభుత్వ డి-అడిక్షన్ సెంటర్, ప్రైవేట్ సంస్థ వారిచే నడుపుతున్న దివ్య శ్రీ, డి-అడిక్షన్ సెంటర్, అనంతపురం కు పంపి వారికి తగిన వైద్యం అందించేలా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. అనిల్ పాఠ శాల ,కళాశాల విద్యార్థులతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం పైన అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, జూనియర్ సహాయకులు యం. సిరాజుద్దీన్, ప్రిన్సిపాల్ , బాబా ఫక్రుద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి,యం. భార్గవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని, సురేంద్ర, నోడల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న ఈదుల వంక బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత వారం కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న వీధిలోకి బ్రిడ్జిని ప్రజల రాక పోకల నిమిత్తం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ముదిగుబ్బ- మల్లేపల్లి రహదారి ఆధారంగా సుమారు 20 గ్రామాల ప్రజలు రాకపోకలు సాధించడం జరుగుతుంది. గతవారం కురిసిన వర్షాల ధాటికి ఈ దారిలోని ఈదుల వంక బ్రిడ్జి దెబ్బతిన దంతో ఆ ప్రాంత ప్రజల రాకపోకలు ఆగిపోయాయి. బ్రిడ్జి దెబ్బతినడంతో మండల కేంద్రానికి రావాల్సిన గ్రామ ప్రజలు సుమారు 20 కిలోమీటర్ల మీద చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల దుస్థితిని గుర్తించిన ప్రజాప్రతినిధులు అధికారులు బుధ వారం బ్రిడ్జి వద్ద తాత్కాలిక మరమ్మ తులు చేపట్టి రాకపో కలకు సిద్ధం చేశారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా కృషి చేయాలని గ్రామస్తులు కోరారు.

# నేడు రామగిరిలో రైతులతో ట్రాక్టర్ ర్యాలీ

**అన్నదాత సుఖీభవ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ**
**ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో కార్యక్రమం**
**పెద్ద ఎత్తున తరలి రావాలని రైతులకు, కార్యకర్తలకు పిలుపు**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** అన్నదాత సుఖీభవ పథకం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలో నేడు భారీ ట్రాక్టర్ ర్యాలీ జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి రామగిరిలో మండల నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ఇటీవల ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 7వేల రూపాయలు రైతులకు అందించిన నేపథ్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు మండల కేంద్రంలో ఈ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందిన స్థానిక రైతులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం కింద మొదటి విడుతగా 7వేలు అందించామని.. రానున్న రోజుల్లో రెండు విడుతల్లో 13వేలు ఇస్తామని తెలిపారు. దీనిపై రైతులు కూడా సంతోషంగా ఉన్నారని.. అందుకే ప్రభుత్వానికి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు.

# రైతులకు డ్రోన్ రూపంలో సాంకేతిక సహాయం

**- మంత్రివర్యుల సహకారంతో ధర్మవరం రైతులకు ఆధునిక వ్యవసాయ డ్రోన్ అందజేత.**
**- హరీష్ బాబు.**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రైతుల వద్దకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన అన్నదాత రైతు సేవా సంఘం కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మరియు సహకారంతో, ఈరోజు ధర్మవరం మార్కెట్ యార్డులో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఏడి లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... మన రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక ఆసక్తి, మార్గదర్శకత వలన ధర్మవరం రైతులకు ఈ సౌకర్యం అందింది. ఫార్మ్ మిషనరీ బ్యాంక్ ఆధ్వర్యంలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో, డ్రాగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన ఆధునిక వ్యవసాయ డ్రోన్‌ను అన్నదాత రైతు సేవా సంఘం సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ డ్రోన్ సహాయంతో పంటలపై పురుగుమందులు, ఎరువులు తక్కువ సమయంతో, తక్కువ ఖర్చుతో పిచికారి చేయవచ్చు. ముఖ్యంగా, ఒక్క డ్రోన్ పూర్తి ఖరీదు 9,80,000/- కాగా, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మొత్తం 7,84,000/-. రైతు గ్రూప్ వంతుగా కేవలం 1,96,000/- మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. 80% సబ్సిడీతో ఆధునిక సాంకేతికత ఇప్పుడు ప్రతి రైతు అందుబాటులోకి వచ్చింది అని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, డ్రాగో డ్రోన్స్ కంపెనీ రిప్రజెంటేటివ్ రవి, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్, అన్నదాత రైతు సేవా సంఘం సభ్యులు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, సురేంద్ర నాయుడు, నరేష్, నారప్ప, రవి, నాగరత్నమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**పోలీసులకు అప్పగించిన తాసిల్దార్**



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ను దాడితోట సమీపంలో నాయనపల్లి వద్ద తాసిల్దార్ భాస్కర్ రెడ్డి పట్టుకొని, దానిని తదుపరి చర్యల నిమిత్తం పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే, అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో, తాసిల్దార్ భాస్కర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో, చిత్రావతి నది నుంచి ఇసుకను లోడ్ చేసుకుని వెళ్తున్న ఒక ట్రాక్టర్ను గుర్తించి అడ్డుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ను విచారించగా, సరైన అనుమతులు లేవని తేలింది. వెంటనే ట్రాక్టర్ను సీజ్ చేసి, దాని డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

**నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నాయకులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్మవరంలోని ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణ ముందు నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ నాయకులు నీళ్ల శంకరయ్య, డిపో నాయకులు మోహన్ రావు, దుర్గాప్రసాద్, నాగప్ప మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ ధర్నాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. తక్షణమే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, గవర్నర్ పేట రెండు డిపోకు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని సంస్థకు బద్రాయిస్తూ ప్రభుత్వ జీవోను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే చెల్లించాలని, గ్యారేజీ ఉద్యోగుల పరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని, మహిళా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులను మంజూరు చేయాలని, ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం ఇవ్వాలని, ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు చేపట్టి న్యాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు చైర్మన్ మంజు, జాయింట్ సెక్రెటరీ, రమణప్ప, వైవియన్ రెడ్డి, కోశాధికారి, కాల్ ఎం సి జి రావు, మాధవతో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



## వెంకట గారి పల్లిలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం



బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెంకట గారి పల్లి లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని "మీ సమస్య మా బాధ్యత" అనే పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెదేపా నాయకులకు, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, అమర్, సుబ్బారాయుడు, క్లస్టర్ రమణ, దేరంగుల ప్రతాప్, సాకే వీర, రాము, పెద్దన్న, పరేష్, రాజా తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది.

## డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం ప్రసంగిస్తూ నేడు యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి వారి బంగారు జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని, గుట్కా జారదా పొగాకు కొకైన్ వంటి మత్తునిచ్చే పదార్థాలను విచ్చలవిడిగా వాడటం వలన దానికి బానిసలుగా తయారై జీవితాలను అంధకారమయం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటు పడటం వలన విచక్షణ రహితంగా ప్రవర్తించడం జరుగుతుందని తెలియజేశారు. కనుక యువత క్రమశిక్షణతో మెలగాలని దురలవాట్లు మానుకుని జీవితాలను బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం లు, కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ లు ఆజాద్, బాల మోహన్ అధ్యాపకులు లక్ష్మీ, అర్పియ, సుహాసిని తదితరులు మరియు గోరంట్ల పోలీస్ వారు ఏ ఎస్ ఐ రామాంజనేయులు, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యా సంస్థల్లో హర్ ఘర్ తిరంగా



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కళాశాల విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం ప్రసంగిస్తూ దేశ ప్రజలలో జాతీయ సమైక్యతను పెంపొందించుట కోసం దేశ ప్రధాని మోదీ గారి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జాతీయ జెండా గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, నెహ్రూ, గంగాధర తిలక్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీ బాయ్, గోపాల కృష్ణ గోఖలే, భగత్ సింగ్ వంటి జాతీయ నాయకులకు నివాళులు అర్పించి వందే మాతరం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం లు, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ లు ఆజాద్, బాల మోహన్ అధ్యాపకులు అరవింద్, హరీష్, నంద, శ్వేత, ధనమ్మ, లక్ష్మీ, అర్పియ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో ఇటీవల పలు కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబాలను ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీరాములు గత నెల 28న గుండెపోటుతో మరణించగా ఆరోజు పరిటాల శ్రీరామ్ వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే సునీత బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచిగా, ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేసుకున్నారు. పార్టీకి ఆయన మరణం తీరని లోటన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన భోగం లింగమయ్య గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. గ్రామంలో కీలక నాయకులను కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. వారి కుటుంబాలకు పార్టీతో పాటు తాము కూడా అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

www.suryaa.com

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**– తహశీల్దార్ నారాయణస్వామి**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రజల వినతుల మేర కు మండలంలో నెల కొన్న భూ వివాదాలు, స్థల వివాదాలు, రస్తా వివాదాల వంటి రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తాసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. మండల పరిధిలోని మలక వేముల గ్రామంలో గత మూడు సంవత్స రాలుగా ఈ కుటుం బాల నడుమ నెల కొన్న స్థల వివాదాన్ని బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం పరిశీలించి, వారి వద్ద గల ఆధారాలు, హక్కు పత్రాలు మేరకు హక్కుదా రునికి శాశ్వత పరిష్కారం చూపినట్లు ఆయన తెలిపారు. సమస్య పరిష్కారానికి సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులుకు ఆయన ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నెలకొని రాస్తా, భూ వివాదాల కారణంగా గ్రామీణ ప్రశాంత వాతావరణం దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరూ సమ న్వయంతో ప్రవర్తించా లన్నారు. కొందరి స్వార్థం కోసం ప్రక్కవారిని ఇబ్బం దులకు గురి చేయడం తగదన్నారు, గతంలో నల్ల చెర్లోపల్లి గ్రామంలో సుమారు 200 మంది రైతులు తమ పంట పొలాలకు వెళ్లే రహదారిని ఆక్రమించుకోనడంతో బాధిత రైతులు తమ పొలాలు వీడు పెట్టుకోవాల్సిన పరిస్థి తి నెలకొందని, తాము జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని తమ దృష్టికి తేగా సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ వివాదాన్ని పరిష్కరించడంతో సంబంధిత రైతులు తమ పొలాలలోకి వెళ్లడానికి శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. అలాగే ముదిగుబ్బ సమీపాన ఏర్పడ్డ ప్రస్తావివాదం కార ణంగా వందలాది రైతులు ఇబ్బం దులు గురికాగా దానిని పరిష్కరించామన్నారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ విలువైన పొలాలు కోల్పోతున్నా మంటూ రైతులు చేపట్టిన ఆందోళన లను పరిష్కరించడా నికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా రాకపోకలు సాగిస్తున్న రహదారి ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తొలగిం చడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రత్యామ్నాయ రహ దారి ఏర్పాటుకు సిబ్బందితో కలిసి కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. మండల రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నామన్నారు.

## పొలం పిలుస్తోంది



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధి లోని పరకువాం డ్లపల్లిలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భారతి మాట్లాడుతూ పంట దిగుబడులు పెంచుకోవాలంటే నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతుల ముఖ్యమన్నారు. రైతులందరూ పంట నమోదు చేసు కోవాలన్నారు. పంట లలో క్రిమిసంహారక మందులు పిచికారి కొరకు కిసాన్డోన్లను ప్రభుత్వం 80శాతం రాయితీపై అందజేస్తున్నదన్నారు. వీటి కోసం ఐదు మంది రైతులు కలిసి ఒక గ్రూపుగా ఏర్పాటు చేసుకోవాలని తెలియ జేశారు. వేరుశనగ పంటను పరిశీలించి పూత దశలో వాడా ల్సిన మందులు, గింజ లు నూనె శాతం పెరగ డానికి పలు సూచ నలు అందించారు. అన్నదాత సుఖీభవ అందరి రైతులు రైతు సేవ కేంద్రంలో గ్రీవెన్స్ నమోదు చేసుకో వాలని తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 15న బహిరంగ వేలంపాట

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పంతుల చెరువు గ్రామ పంచాయతీలో గల పంతల చెరువు, కొత్తకుంట చెరువు యందు ఒక సంవ త్సరం పాటు చేపలు వదిలి పట్టుకునే హక్కును పొందేందు కు ఈ నెల 15న పంచాయతీ కార్యా లయంలో సర్పంచ్ స్వర్ణలత అధ్యక్షతన బహిరంగ వేలంపాట నిర్వహించ బడునని ఆసక్తి గలవారు 2 వేలు ధారవత్తుగా చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చునని కార్యదర్శి రాజశేఖర్ నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించండి

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం చేస్తున్నటువంటి కార్యక్రమానికి స్వాగతిస్తూ, అదేవిధంగా బస్సులలో డబ్బులు చెల్లించి ప్రయాణం చేసే వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ తీర్థ స్థలాలకు మరియు పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున మహిళలు ప్రయాణించే అవకాశం ఉన్నందున అందుకు తగిన సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. రానున్న శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలను దృష్టిలో ఉంచుకొని వివిధ రాష్ట్రాలు నుండి భక్తులు పెద్ద ఎత్తున శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయానికి వచ్చే అవకాశం ఉన్నందున వారికి కూడా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులతో ప్రయాణించే అవకాశం ఉన్నందున బస్ స్టేషన్ నందు మంచినీరు సరఫరా మరియు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర ఆర్టీసీ ఎండిని కలిసి వివిధ సమస్యలపై నివేదించనున్నట్లు తెలిపారు.

## పుట్టపర్తిలో ద్విచక్ర వాహన ర్యాలీ



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మున్సిపల్ అధికారులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిం చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం పుట్టపర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి యనుములపల్లి కూడలి వరకు కమిషనర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో మున్సిపల్ కార్యాలయ అధికారులు పట్టణంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు.

## వికసించిన బ్రహ్మ కమలం



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడలోని ఇందిరమ్మ కాలనీ లో నివాసమున్న వంట మనిషి లక్ష్మి నివాస గృహంలో పెంచుకుం టున్న బ్రహ్మ కమలం నందు మొక్కకు సుమారు నాలుగు పుష్పాలు వికసించి నట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. బ్రహ్మ కమలం వికసించిన వెంటనే కుటుంబ సభ్యులు పూజల నిర్వహించారు. దీంతో జనార్దన్, లక్ష్మీ కుటుం బ సభ్యుల హర్ష వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మ కమలం వికసిం చడంతో కుటుంబ సభ్యులు సుఖ సంతో షాలతో ఆయుర్ రోగ్యాలతో దేవుడు చల్లగా చూడాలని వారు మనస్ఫూర్తిగా ఆ మొక్కలకు పూజిం చినట్లు వారు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ చైర్మన్‌గా పార్వతమ్మ ఎంపిక పట్ల హర్షం



నార్పల,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ప్రకటించిన 31 నామినేటెడ్ పదవులలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నంద్యాల పార్లమెంట్ టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఎన్నికైన సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కంసల ప్రదీప్ కుమార్ ఆచారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఒక మహిళను ఎంపిక చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

## జాతీయ పతాకాలతో కదిరిలో ర్యాలీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్:హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కదిరి పట్టణంలో బుధవారం తిరంగా యాత్ర నిర్వ హించడం జరిగింది. ర్యాలీకి ముఖ్య అతిథులుగా కదిరి మాజీ శాసనసభ్యులు ఎంఎస్ పార్థసారథి, బీజేవైఎం రాష్ట్ర అధ్య క్షులు మిట్టా వంశీకృష్ణ , జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ లు హాజర య్యారు. జాతీయ జెండాలను చేతగోని పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో నాయకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారని, వారి వల్లనే స్వేచ్ఛగా ఉన్నామని అలాంటి మహానుభా వులను ఎప్పటికీ మరో కూడదు అంటూ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవే యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సామల కేశవరెడ్డి, కడపల సోమశేఖర్ రెడ్డి, కడపల సోమశేఖర్ రెడ్డి , పట్టణాధ్య క్షుడు పీట్ల రామకృష్ణ, కదిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమీ యుల్లా, లక్ష్మణ్ కుట్టాల,బార్ ఇంతి యాజ్,ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు అఖిల్ అశోక్ బాబు, ఖద్దర్ వెంకటరమణ, చలపతి, బుడగల హరీష్, పటాన్ రిహానా, పవన్, సురేష్, నరేష్, ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సేవామందిర్ సర్కిల్లో హర్ ఘర్ తిరంగ ర్యాలీ



పరిగి మేజర్ న్యూస్:హర్ ఘర్ తిరంగ ప్రచారంలో భాగంగా, బిజెపి నాయకులు పరిగి వేణుగోపాలరావు విద్యార్థులు, స్థానిక నివాసితులు బుధవారం ఒక భారీ ర్యాలీలో పాల్గొన్నారు. దేశభక్తికి చిహ్నంగా ప్రతి ఇంటిపై ఆగస్టు15న జాతీయ జెండాను ఎగురవేయాలని పౌరులకు పిలుపునిచ్చారు.బిజెపి నాయకులు పరిగి వేణుగోపాలరావు మార్గదర్శ కత్వంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, చంద్రారెడ్డి బద్రి నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీ సేవ మందిర్ సర్కిల్ వద్ద ప్రారంభమై కొడిగేనహళ్లి బస్టాండ్ వరకు కొనసాగింది. తరువాత ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ అక్కడ ప్రచారం యొక్క ఉద్దేశ్యాన్ని వివరించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ ప్రచారం యొక్క ముఖ్య లక్ష్యం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా, 79వ స్వాతంత్ర్య దినోత్సవ రోజు వరకు జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని తిరిగి రగిలించడం, గొప్ప నాయకుల త్యాగాలను గౌరవించడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే లక్ష్యంతో ఉంది. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మూడవరోజు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమంలో మూడవ రోజు బుధవారం మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో గత రెండు రోజులు నుండి జరుగుతున్న శిక్షణ కార్యక్రమం పై రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎటిఎల్ రమేష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పలు మోడల్ల గురించి సిబ్బందికి వివరించారు. ప్రధానంగా వేరుశనగ మోడల్, రాగి మోడల్, కంది మోడల్ గురించి వివరించారు. 365 రోజులు పండే పంటల సాగుపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారులు తిమ్మప్ప, నాగరాజు, ఎంఎటిఎల్ రమేష్, ఎన్ఎఫ్ఎలు, యూనిట్ ఇన్చార్జులు, కమ్యూనికేషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పరిధిలోని మైల సముద్రం గ్రామంలో బుధవారం డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దీని బారిన పడిన వారి లక్షణాలు గురించి వివరించారు. రెండు వారములకు పైబడి తగ్గు, గల్ల పడటం ఉదయము సాయంత్రము జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం మొదలగు లక్షణాలు ఉంటాయని అలాంటివారు వెంటనే దగ్గరలోని డాక్టర్లు సంప్రదించాలని, వ్యాధిగ్రస్తుల కొరకు ప్రభుత్వం ఆరువేల రూపాయలు పౌష్టికాహారం కోసం అందజేస్తుందని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అనూష ,రాధ ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లకు పాల్పడిన వారికే మళ్లీ అవకాశం

## - వికలత్వం పరిశీలనకు దొంగ చేతికే తాళం - విమర్శలు వచ్చిన మారని అధికారుల తీరు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డి సి హెచ్ ఎస్ పరిధిలో జరుగుతున్న వికలత్వం రివెరిఫికేషన్ వ్యవహారంలో గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికే మళ్లీ విధులను కేటాయించడంపై సర్వత్రా వమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ధర్మవరం మడకశిర ప్రాంతంలో ఇవన్ని టెక్నీషి యన్లుగా విధులు నిర్వహిస్తున్న టెక్నీషియన్లకు అనంతపురం లో జరుగుతున్న రీ వెరిఫికేషన్ కార్యక్రమానికి కేటాయించారు. వారు నగర శివారులోని బుక్కరాయసముద్రంకు చెందిన ఓ వికలాంగుడితో పదివేలు అందిస్తే ఫ్రీ వెరఫికేషన్ ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పిన వైనంపై ఆనాడు తీవ్రస్థాయిలో వికలాంగులతో సహా వారి హక్కుల కోసం పోరాడే సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో వారిని తప్పించి ఇతరులకు వారి విధులను కేటాయించారు. అయితే ఇటీవల జిల్లాకు సంబంధించిన ఉన్నతాధికారి పదవి విరమణ చేసిన నేపథ్యంలో నూతనంగా బాధ్యత లను స్వీకరించిన ఉన్నతాధికారి కనీస అవగాహన లేకుండా వారికి తిరిగి విధులను కేటాయించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రధానంగా వికలాంగులపై కనీస కనికరం లేని వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనర్హులను ఏరివేసేం దుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దాని ఆధారంగా పెన్షన్ల లో పారదర్శకతను ప్రదర్శించే క్రమంలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వ్యవహారాన్ని ఏర్పాటు చేశారు. కానీ డి సి హెచ్ ఎస పరిధిలో విధులు నిర్వహిస్తున్న టెక్నీషియన్లు తమ అవినీతి



అక్రమ ఆర్జనకు సంబంధించి రీ వెరిఫికేషన్ వ్యవహారాన్ని అత్యంత కీలకంగా చేసుకొని భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిని సంబంధిత వ్యవహారంలో తప్పించాలని సంబంధిత వికలాంగుల సంఘాల నాయకులు కూడా జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కనీస అవగాహన లేని సంబంధిత ఉన్నతాధికారి తిరిగి వారిని విధులలోకి తీసుకోవడంపై జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి వారిని విధుల నుంచి తొలగించి నీతి నిజాయితీతో వ్యవహరించే వారిని విధులలో కేటాయించాలని కోరుతున్నారు.

# రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణకు ఘన సన్మానం..

## - గౌడనహల్లి గ్రామపంచాయతీ తెదేపా నాయకులు

**మడకశిర మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల లో భాగంగా రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ ను బుధవారం స్థానిక పట్టణంలోని మారుతీ నగర్ లో ఉన్న తన్ నివాసం వద్ద గౌడనహల్లి పంచాయతీ తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చైర్మన్ లక్ష్మీనారాయణ నాయకులు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టీడీపీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సహకారం తో మడకశిర మండలం తెలుగుదేశం పార్టీ లో 1994నుండి కార్యకర్త గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి , 2014లో ఎంపీటీసీ గా, గత వైసీపీ ప్రభుత్వం లో మండల కన్వీనర్ గా పనిచేశారన్నారు. 2024 ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి మండల స్థాయి



వరకు తెదేపా నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేస్తూ, తనకు ఇచ్చినటువంటి బాధ్యతను నెరవేర్చినందుకు తెలుగుదేశం పార్టీ సీనియారిటీ ని బట్టి పార్టీ గుర్తించి రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు గౌడనహల్లి పంచాయతీ టిడిపి నాయకులు హ ర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నరసింహప్ప, క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు, మాజీ డీలర్ ఈరమాలే గౌడ్, మాజీ సర్పంచ్ సోమశంకర్, పార్టీ నాయకులు బడిగి రంగప్ప, నరేష్ బాబు, ఆంజనేయులు, కో కన్వీనర్ గంగాధర్, పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి ఆలయ వసతి అతిథి గృహాలకు రూ. 7.50 లక్షలు విరాళం



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాలకు సిద్ల గట్టు తాలూకా సలమకూ లపల్లి గ్రామానికి చెంది న ప్రముఖ నాయవాది పాపిరెడ్డి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు బుధవారం శ్రీ చౌడే శ్వరి అమ్మవారి అతిథుల గృహాలకు ఒక అదనపు గది నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ. 7.50 లక్షలు విరాళం ప్రకటించి, ఆలయ ధర్మ కర్త పోట్టా పురుషోత్తం రెడ్డి అలయ సభ్యులకు గదుల నిర్మాణానికి తక్షణ సహాయంగా రెండు లక్షల రూపా యలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహానికి పాపి రెడ్డి విరాళం అంద చేయడం గొప్ప విష యం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దండి..



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఇలాంటి నిస్వార్థ సేవతో మన గ్రామాల్లోని పిల్లల భవిష్యత్తును మరింత ఉజ్వలం చేయడానికి ముందుకు రండి! సత్య సాయి జిల్లాలోని చంద్రచెర్ల గ్రామానికి చెందిన రైతు రాయపాటి నాగరాజు, తన సొంత డబ్బుతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ఇండియా 1000 పోటీలో పాల్గొనేలా దరఖాస్తు చేయించారు. ఇండియా 1000 అనేది 6వ నుండి 12వ తరగతి యువ ప్రతిభను గుర్తించి, వారి నైపుణ్యాలను వెలికితీసే ఒక అద్భుతమైన వేదిక. ఈ పోటీ విద్యార్థులకు తమ సామర్థ్యాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తుంది. పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, ఈ చొరవపై చాలా సంతోషం వ్యక్తం చేశారు. నాగరాజు నిస్వార్థ సేవ, విద్య పట్ల ఉన్న అపారమైన అభిమానం గ్రామీణ విద్యార్థుల జీవితాల్లో కొత్త కాంతిని నింపుతోంది. ఆయన చేసిన ఈ అద్భుతమైన కృషి గ్రామీణ విద్యను బలోపేతమే కాక, యువ మనసుల్లో ఆశల స్ఫూర్తిని రగిలిస్తోంది.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

వజ్రకరూరు, విడపనకల్లు


# మత్తు పదార్థాలతో జీవితాలు అంధకారం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు, పాఠశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాలు, పోలీసులు నిర్వహించారు. అంతేకాకుండా... ముఖ్యమైన ప్రదేశాలు, హాట్ స్పాట్ ల వద్ద మారథాన్, వాక్ తాన్ లు చేపట్టారు. ఈసందర్భంగా, పోలీసు అధికారులు మాట్లాడారు. కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీసు శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతుండటం ఆందోళన కల్గించే విషయమన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని... మత్తు పదార్థాలు సేవించడం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని...మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



# అటల్ బిహారీ వాజ్‌పేయి స్టేట్ క్రికెట్ టోర్నమెంట్

**- ఆర్డీటీ గ్రౌండ్ లో ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 16 వరకు క్రికెట్ పోటీలు**
**- మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా, మాజీ ప్రధానమంత్రి భారత్ రత్న అటల్ బిహారీ వాజ్పాయ్ గారి స్మారకార్థం "అటల్ బిహారీ వాజ్పాయ్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్ %-% సీజన్ 2" ఘనంగా నిర్వహించబడుతున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... ఈ టోర్నమెంట్ 2025 ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 16 వరకు పట్టణంలోని ఆర్డీటీ గ్రౌండ్, ధర్మవరంలో జరగనుంది. ఈ పోటీలలో పాల్గొనే అవకాశం కేవలం శ్రీ సత్య సాయి జిల్లా క్రికెట్ క్రీడాకారులకు మాత్రమే ఉన్నదని హరీష్ బాబు స్పష్టం చేశారు. విజేత జట్టుకు రూ.1,00,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.50,000 నగదు బహుమతి అందజేయబడుతుంది. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు రూ.1,000 ప్రవేశ రుసుము చెల్లించి, 2025 ఆగస్టు 17 లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. మన యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడానికి ఇది ఒక అద్భుతమైన వేదిక. క్రికెట్‌ను ప్రేమించే ప్రతీ యువ క్రీడాకారుడు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు ఆర్డిటి స్పోర్ట్స్ కోచ్ రాజశేఖర్ (9985929285) ను సంప్రదించాలని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోతున్నది

**- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి తిప్పేస్వామి**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత పథకాలు అమలు చేయలేక కూటమి ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోతున్నదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి తిప్పేస్వామి అన్నారు. శెట్టూరు మండల పరిధిలోని ములకలేడు, పెరుగుపాళ్యం గ్రామాలలో మండల కన్వీనర్ ఎంఎస్ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ నియామకం : మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం ములకలేడు, పెరుగుపాళ్యం పంచాయతీలలో వైఎస్సార్సీపీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ములకలేడు గ్రామ కమిటీ అధ్యక్షులుగా మన్సూర్ ను, ఉపాధ్యక్షులుగా టీఎం ఈరన్నను, పెరుగుపాళ్యం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గొల్ల రమేష్ ను, ఉపాధ్యక్షులుగా బోయ అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమనాథరెడ్డి, కో ఆప్షన్ మన్సూర్, ఎంపీటీసీ మూర్తి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ శెట్టూరు తిప్పేస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మన్న, రంగనాథ్, ఆనందమూర్తి, శ్రీనివాసులు, తిమ్మప్ప, రాజన్న, నాగన్న, రామాంజనేయులు, బాబు, వెంకటరమణ, వన్నూరుస్వామి, లింగప్ప, తిప్పేరుద్ర,గోవిందరాజులు, శివన్న, హనుమంతప్ప, గొల్ల గోవిందు, మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సర్పంచ్ సంవాద్ పోటీల్లో..

# వజ్రకరూరు సర్పంచ్‌కు ప్రథమ బహుమతి





**చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అంశానికి రూ.35వేల నగదు పురస్కారం**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్పంచ్ సంవాద్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచినందుకు, తనకు భారత ప్రభుత్వం ప్రథమ బహుమతి కింద రూ.35వేల నగదు పురస్కారాన్ని ప్రకటించినట్లు వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా తెలిపారు. బుధవారం వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా సంబంధిత వివరాలను విలేకరులకు వెల్లడించారు. భారత ప్రభుత్వం గ్రామాల్లో జరిగే పలు అంశాలపై దేశవ్యాప్తంగా సర్పంచులకు సర్పంచ్ సంవాద్ అనే ఆప్ ద్వారా ప్రతి నెల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత జూలై నెలలో చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ వజ్రకరూర్ పేరు మీద ఎంపిక చేసిన ఒక సందేశాన్ని వీడియో రూపంలో సర్పంచ్ సంవాద్ ఆప్ కు పంపినట్లు ఆమె తెలిపారు. ఇందులో తనకు మొదటి బహుమతి ప్రకటించి, రూ.35వేల నగదు పురస్కారాన్ని అందించినట్లు చెప్పారు. వజ్రకరూరు సర్పంచ్ గా పంపిన చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ వజ్రకరూరుకు ప్రథమ బహుమతి లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని సర్పంచ్ మోనాలిసా సంతోషం వ్యక్తం చేశారు. రెండవ బహుమతి కింద ఉత్తరప్రదేశ్ కు చెందిన బిల్వాపూర్ సర్పంచ్ ముషారత్ ఖాన్ కు రూ.25వేలు, మూడవ బహుమతిగా పంజాబ్ కు చెందిన కలేరన్ సర్పంచ్ జగజిత్ సింగ్ కు రూ.15వేల నగదు బహుమతిని ప్రకటించినట్లు వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా తెలిపారు. దేశవ్యాప్తంగా సర్పంచి పోటీల్లో మొదటి బహుమతి సాధించిన సర్పంచ్ మోనాలిసాను వజ్రకరూర్ మండల సర్పంచులు, అధికారులు, గ్రామ ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం

**-మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** పార్టీలకు అతీతంగా తెదేపాకు కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని తెదేపా మండల కన్వీనర్ పంపుకొండప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు కొండప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత మండల ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించేందుకు మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఈ కార్యక్రమంలో వచ్చిన వినతులను మొదటి దశలో పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో 500 కు పైగా వినతులు వచ్చాయని ఎక్కువగా ఇంటి స్థలాలు , ఇళ్లకు వచ్చాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ,ఎంపీడీవో విజయలక్ష్మి , తాసిల్దార్ విజయ కుమారి ,సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్ ,సర్పంచ్ తిరుపల్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణ , గంగల కుంట రమణ , క్లస్టర్లు నారాయణస్వామి , రాము , మాన్ల కోసే కేశవ , నాయకులు గుజ్జల నారాయణస్వామి, సాకే నారాయ ణస్వామి ,పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## నూతన దంపతులను ఆశీర్వదించిన ధర్మతేజ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం దొడగట్ట గ్రామానికి చెం దిన టీడీపీ నాయకులు బేరీలా శ్రీనివాసులు, గోవిందప్పల ఆహ్వానం మేరకు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు చంద్ర వెడ్స్ చందన ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

**భక్తి శ్రద్ధలు వెల్లివిరియగా, ఆధ్యాత్మిక శోభతో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని శాలి వాహన వీదిలోని శ్రీ ఆహోబిలేష్ స్వామి దేవాలయంలో బుధవారం రోజున జరిగిన ఈ మహోత్సవానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి, స్వామి వారి దివ్య కళ్యాణాన్ని వీక్షించి తరించారు. ఉదయం నుంచే ఆలయం స్వామి నామస్మరణతో, మంగళ వాయిద్యాల శబ్దాలతో మారుమోగింది. భక్తులు పట్టు వస్త్రాలతో, పూలమాలలతో స్వామి వారిని అలంకరించారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాల కాంతులతో, పూల తోరణాలతో శోభాయమానంగా వెలిగిపోయింది. సూర్యాస్తమయం తరువాత, కళ్యాణ ఘట్టం ప్రారంభమైంది. ఈ క్రమంలో జరిగిన 'ఎదుర్కోలు' ఘట్టం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం, పుణ్యస్త్రీలు నూతన వస్త్రాలతో, ముత్యాల తలంబ్రాలతో స్వామి వారికి, అమ్మవారికి కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం చిన్నంపల్లి వైసీపీ నాయకుడు నరసింహులు కుమారుడు వీరేంద్ర వెడ్స్ వెన్నెల వివాహానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి తిప్పేస్వామి హాజరయ్యారు. కళ్యాణదుర్గం పట్టణంలోని నీలకంఠేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ తిప్పేస్వామి, కౌన్సిలర్ లక్ష్మన్న, మాకోడికి సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బాబురావు, శెట్టూరు బూత్ కమిటీ మండల కన్వీనర్ కురుబ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల నీట మునిగిన పంట పొలాలు

**సాయం కోసం ప్రభుత్వం వైపు రైతన్న చూపు**







**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణం వల్ల పంట పొలాలు నీట మునుగుతున్నాయి. పంటలపై ఆశపెట్టుకున్న రైతన్న ఆశలపై వరణుడు ఆక్రోషం చెంది రైతుల ఆశలను అడి ఆశ చేశాడు. మండలంలోని గరుడచేడు గ్రామంలోని సుమారు 200 ఎకరాల వేరు శెనగ పంట నీట మునిగింది. తుంబిగనూరు, నాగేపల్లి గ్రామాల మధ్య గల వంక నీరు వేదవతి హగరి నదిలోకి వెళ్లకుండా పంట పొలాలపై ప్రవహిస్తుండటం వల్ల వర్షం నీరు పొలాలలో నిల్వ ఉండి పంట కుళ్ళి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుతం వేరుశెనగ పంట కోత దశకు చేరుకున్నది. 15-20 రోజుల వ్యవధిలో పంట చేతికి వస్తుంది. అనుకున్న సమయంలో ఇలా వర్షం నీటి వల్ల మొత్తం పంట నష్ట పోవాల్సి వస్తున్నది అని రైతులు భాధ పడుతున్నారు. వ్యవసాయ అధికారులు, కుటమి ప్రభుత్వం స్పందించి నీట మునిగిన పంట రైతులను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కురుబ నాగరాజు జన్మదిన వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ ప్రభుత్వ అస్పత్రి సభ్యులు టిడిపి నాయకులు కురుబ నాగరాజు జన్మదిన వేడుకలు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కన్వీనర్ కలయకుర్తి లాలెప్ప, మార్కెట్ యార్డ్ సభ్యులు చాందు భాష, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ బాబు, పంచాయతీ మెంబర్స్ నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ అనిల్, మాజీ ఎంపీపీ కవిటి మాబు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి నాగరాజు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

# ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**- ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామి**
**- హరీష్ బాబు.**

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోందని మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం తలపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ నుండి గాంధీ బొమ్మ వరకు జాతీయ పతాకాలను ఊపుతూ, దేశభక్తి నినాదాలతో, విద్యార్థులు, యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్న ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మన దేశం ఆజాది కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ఈ చారిత్రాత్మక తరుణంలో, జాతీయ పతాకం త్రివర్ణ ధ్వజాన్ని గౌరవంగా ఎగరవేయడం ద్వారా దేశభక్తి, జాతీయ ఐక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించాలి. పిల్లలు నేటి బలగం %-% రేపటి పౌరులు. వారు బాగా చదివి, పెద్దయ్యాక దేశం కోసం కృషి చేయాలి. ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా మన దేశ గౌరవం, ఐక్యత, దేశభక్తి ప్రతిఫలించాలి" అని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో, ఆయన దేశ భద్రతా చరిత్రను ప్రస్తావిస్తూ, భారతదేశం గతంలో ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రతి సారి దీటైన సమాధానం ఇచ్చింది. 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ ఆక్రమణను ఆపరేషన్ విజయ్ ద్వారా తిప్పికొట్టింది. 2001 పార్లమెంట్ దాడికి అనంతరం, ఆపరేషన్ పరాక్రమ్ ద్వారా సరిహద్దుల్లో సైనిక శక్తిని ప్రదర్శించింది. 2008 ముంబై 26/11 ఉగ్రదాడుల తర్వాత సముద్ర భద్రతను కట్టుదిట్టం చేసింది. 2016లో ఉరి దాడి అనంతరం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ స్ట్రైక్స్ జరిపి ప్రపంచానికి భారత సైన్య శక్తిని చూపించింది. 2019 పుల్వామా దాడి తర్వాత బాలాకోట్‌లోని ఉగ్రశిబిరాలపై వైమానిక దాడులు జరిపి శత్రువుకు గట్టి హెచ్చరిక ఇచ్చింది. అని గుర్తుచేశారు. ఇక ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ గురించి హరీష్ బాబు ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, 2025 మే 7న పహల్గాం లో నిరపరాధ పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడికి ప్రతిగా, భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సమన్వయంతో పాక్ ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై కఠినమైన ప్రతిదాడులు జరిపింది. తొమ్మిది ప్రధాన ఉగ్రశిబిరాలు ధ్వంసమై, వందలాది ఉగ్రవాదులు నిర్మూలించబడ్డారు. ఇజ్రాయెల్ తయారీ బరక్-8 క్షిపణులు, హార్పీ డ్రోన్లు, బ్రహ్మోస్ క్షిపణుల వంటి ఆధునిక ఆయుధాలతో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, హర్ ఘర్ తిరంగా జిల్లా సహ ప్రముఖ్ రామ్మోహన్, ప్రభుత్వ కే హెచ్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాసవి, సత్య కృప, సీతారామయ్య, పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ రావు, గిర్రాజు నగేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కేసీ చంద్రమౌళి, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, శివశంకర్, తులసీదాస్, మహాలక్ష్మి, రాధమ్మ, జగ్గా నాగరత్నమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను గౌరవించడం మనందరి కర్తవ్యం

**హర్ ఘర్ తిరంగాపై ప్రజలకు అవగాహన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎందరో త్యాగధనుల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, స్వాతంత్ర సమర యోధుల త్యాగనిరతిని స్మరించుకొని, రేపు జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ వేరువేరుగా తెలిపారు. బుధవారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ తో పాటు మండలంలోని పెద్ద ముష్టూర్ పంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా ప్రజలకు హర్ ఘర్ తిరంగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆశిర్ బాబు పెద్ద ముష్టూర్ గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటిని సందర్శించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పట్టణం లోని కామన్న కట్ట వీధిలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాబ్ ఆధ్వర్యంలో ఇంటింటి చెత్తను సేకరించి, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్, మేస్త్రి రామాంజనేయులు, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

# గంజాయి, సిగరెట్లు, ఆన్‌లైన్ బెట్టింగ్ పై అవగాహన

**- ట్రైనింగ్ ఎస్సై నారాయణరెడ్డి**



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలో ప్రజలకు హానికరమైన అలవాట్ల ముప్పు, వాటి నుండి దూరంగా ఉండే మార్గాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ట్రైనింగ్ ఎస్సైగా కనేకల్‌కు వచ్చిన నారాయణరెడ్డి ఈ కార్యక్రమాన్ని బస్టాండ్ పరిసరాల్లో నిర్వహించి, ప్రజలకు నేరుగా సందేశం అందించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ గుట్కా, గంజాయి, సిగరెట్లు వంటి మత్తు పదార్థాలు మన ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థిరత్వాన్నీ దెబ్బతీస్తాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల శారీరక వ్యాధులు, మానసిక సమస్యలు మరియు సమాజంలో అపకీర్తి తప్పదని వివరించారు. అదేవిధంగా, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎవరూ తమ కష్టపడి సంపాదించిన డబ్బును ఈ రకమైన వలల్లో పెట్టవద్దు అని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో డబ్బు పోగొట్టుకోవడం వల్ల చాలా కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిన ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలి అని సూచించారు. అలాగే, ఎవరైనా పేకాట ఆడడం లేదా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు పూర్తిగా గుప్తంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై నారాయణరెడ్డి, కనేకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 16న ఉచిత గుండె

## వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**అరిగెల పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ గణేష్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సాయి నగర్, యశోద కిడ్స్ స్కూల్ ఎదురుగా, అరిగెల పోతన హాస్పిటల్ నందు ఈ నెల 16వ తేదీ శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు అరిగెల పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం కిమ్స్ సవేరా హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, 2 డి ఎకో చేయబడును అని తెలిపారు. గుండెనొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంటగలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాలు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలకు చక్కటి పరిష్కారం వైద్య చికిత్స ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా వారు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ అవయవదాన దినోత్సవం




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రుషి విద్యాలయంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ కరణ్ స్వరూ పాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలేజీ సర్కిల్ నుండి గాంధీ బొమ్మ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం గాంధీ కూడలి వద్ద మానవహారంలో అవయవ దానం మీద ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేశారు. తదుపరి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానము ద్వారా మరో జన్మనిచ్చిన వారు అవుతారని తెలిపారు. మనిషి జన్మకు సార్థకత కూడా లభిస్తుంది అని తెలిపారు. పిల్లలకు చిన్నవయసులోనే ఇటువంటి వాటి మీద అవగాహన కల్పించడం, సామాజిక సేవలో బాగా స్వాములు కావడం మంచిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో రవీంద్ర, ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రం చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు స్వామివారికి శ్రావణమాసం బుధవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వినయ్ స్వామి తెలిపారు. ఉదయాన్నే గంగపూజ, నెయ్యి అభిషేకం బస్మాభిషేకం పంచామృత అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సాయంకాలం స్వామివారి ఉత్సవ మూర్తిని గుడి చుట్టూ మేళా తాళాలతో మంత్ర ఉచ్చరణ మధ్య స్వామివారిని ప్రాకార ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి వారి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందించారు.

## ఆర్ ఎస్ కె స్టాఫ్ కు 3 రోజుల

## టి ఓ టి శిక్షణ కార్యక్రమం

**ఇన్పుట్స్ ప్రేపరషన్ ఘనజీవామృతం,ద్రవజీవామృతం, సీడ్ పెల్లటైజెషన్ తయారీ శిక్షణ కార్యక్రమం వ్యవసాయ శాఖ- రైతు సాధికార సమస్థ.**



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం డివిజన్ నందు ఐదు మండలాల్లో పని చేస్తున్న .ఆర్ ఎస్ కె స్టాఫ్ విఏఏ , వి యస్ ఏ, వి హెచ్ ఏ , ఎం పీ ఈ ఓ లకు సిటీఐఓ, డీపీఎం లక్ష్మనాయక్ ఆదేశాల మేరకు ఏ పీ సి యన్ యఫ్ ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది (క్యాడర్స్) డివిజన్ ఇంచార్జ్ భీమన్న. యమ్ టీ, మరియు రాజం సిర్ పి,సత్యనారాయణ పి ర్ పి. ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె స్టాఫ్ కు 3 రోజుల టి ఓ టి శిక్షణ కార్యక్రమం లొ భాగంగా ఇన్పుట్స్ ప్రేపరషన్ ఘనజీవామృతం,ద్రవజీవామృతం, సీడ్ పెల్లటైజెషన్ తయారీ శిక్షణ కార్యక్రమం లొ చేయించడం జరిగింది,అగ్రికల్చర్ ఏడిఏ మేడం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చు చాలా తగ్గి దిగుబడులు పెరిగి అధిక ఆధాయం వస్తుందని, నెలస్వభావం పెరుగుతుంది అని ట్రైనింగ్ సెక్షన్ లొ ఆర్ ఎస్ కె స్థాపుకు వివరించడం జరిగింది ఏడిఏ పద్మజ కణేకల్ ఎంఏఓ జగదీశ్ గుమ్మగట్ట ఎంఏఓ నిర్మల్ కుమార్, రాయదుర్గం ఎం ఏ ఓ భాష, బొమ్మణహల్ మావోయిస్టు ఏం ఏఒ సాయి కుమార్, ఎన్ ఎఫ్ ఐ శివ ప్రసాద్, నవీన్, బాలునాయక్, రవి ఈ కార్యక్రమం మానికి హాజరు కావడం జరిగింది.



## దేశ రైతాంగానికి నష్టం చేకూర్చే ఒప్పందాలను రద్దు చేయాలి

### – ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ రైతాంగానికి నష్టం చేకూర్చే ఒప్పందాలను రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ .మల్లికార్జున డిమాండ్ చేశారు.

భారతీయ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50% సుంకాలు వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉచిత వాణిజ్య ఒప్పందాలను విరమించుకోవాలని జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో సోములదొడ్డి వద్ద బుధవారం ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున హాజరై మాట్లాడుతూ భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాలతో చేసుకున్న అన్ని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను పార్లమెంటులో చర్చించాలని కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నదనే నేపంతో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై 50% సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ వ్యవసాయం వలన ఎక్కువగా నష్ట పోయేది, కౌలు రైతులేనన్నారు. కౌలురైతులను ఆదుకోవడానికి దేశ వ్యాప్తంగా సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా, బలవంతంగా భూసేకరణ చేసి రైతుల దగ్గర భూములను గుంజుకోవటం దుర్మార్గమన్నారు. బలవంత భూసేకరణను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, నాయకులు రామాంజనేయులు, మధు, చలపతి, నాగేష్, రెడ్డప్ప, అక్కులన్న,వేణుగోపాల్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### – 9 మంది కూలీలకు తీవ్ర గాయాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని చీకటి మానిపల్లి గ్రామం సమీ పంలో బుధవారం వేగంగా వస్తున్న తుఫాన్ వాహనం ఆటోను ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమా దంలో ఆటోలో ప్రయా ణిస్తున్న నల్లగుంట్ల పల్లి కి చెందిన 9 మందికి కూలీలకు తీవ్ర గాయాల య్యాయి. గాయ పడిన వారిని వందేమాతరం టీం ఉచిత అంబులెన్స్ ద్వారా తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. ప్రమాదంపై ఎస్ ఐ గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి

### – ఒప్పంద పత్రాలను దహనం చేసిన జిల్లా రైతు, కార్మిక సంఘాల నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకుంటున్న విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం చేసే ఒప్పంద పత్రాలను రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద దహనం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ ,రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,పండ్లతోటలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి మాట్లాడుతూ ట్రంప్, మోడీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ రైతాంగం, కార్మికులు ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. . స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వలన భారత వ్యవసాయ రంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో గాట్, డంకెల్, ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలు వలె ఈ ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఒప్పందాల వల్ల కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూరతాయన్నారు. యంత్రాలు అమ్ముకోవటానికి, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ చేసుకోవటానికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడతాయని అన్నారు. 10 సంవత్సరాల నాటి ట్రాక్టర్ లను రద్దు చేయాలని, వాటి స్థానంలో కొత్త ట్రాక్టర్ లు కొనుగోలు చేయాలని రైతులను ఆదేశించే విధానాలు దుర్మార్గమని విమర్శించారు. వాణిజ్య ఒప్పందాలు వ్యవసాయంకు, రైతులకు వినాశకరంగా ఉండకూడదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం నాగమణి ,జిల్లా నాయకులు వెంకటనారాయణ, లతీఫ్, రైతుసంఘం జిల్లా నాయకులు బిహెచ్ రాయుడు, డి చంద్రశేఖర్ రెడ్డి, రాము, లక్ష్మీనారాయణ, లక్ష్మీనరసమ్మ, ఆదిరెడ్డి, జిలాన్, రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు ,రామకృష్ణారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లా మార్పుపై వస్తున్న వదంతులకు స్వస్తి పలకండి

### – రత్నాకరం కొండమ రాజు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యాలయాన్ని పుట్టపర్తి నుండి హిందూపురానికి మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటీవల సోషల్ మీడియాలో, పత్రికల్లో వస్తున్న కథనాల నేపథ్యంలో, ఈ నిర్ణయాన్ని తక్షణం ఆపాలని పుట్టపర్తి పూర్వ ప్రముఖుడు రత్నాకరం కొండమ రాజు విజ్ఞప్తి చేశారు.శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటుకు గత 30 సంవత్సరాల నుండి , పుట్టపర్తి వాసులు కలలుగని సాధించుకున్నారని,ఇది ఒక్క రోజు కోరిక కాదనీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆధ్యాత్మిక కీర్తి వల్లే పుట్టపర్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందనీ" ఆయన గుర్తుచేశారు.40 ఏళ్ల క్రితం సత్యసాయి బాబా సోదరుడు శ్రీ ఆర్.వి. జానకీరామయ్య అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి, మాజీ ప్రధాని పీ.వి. నరసింహారావు తదితర నేతలతో కలిసి పుట్టపర్తి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన విషయాన్ని వివరించారు. అనంతరం పుట్టపర్తి ప్రజలు, నేతలు చేసిన నిరంతర కృషితో, సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు రత్నాకర్ శ్రద్ధతో, గత ప్రభుత్వం కాలంలో జిల్లా ఏర్పాటైంది. జిల్లా ఏర్పాటు తర్వాత కలెక్టర్ ఆఫీస్, గెస్ట్ హౌస్, ఇతర జిల్లా కార్యాలయాల కోసం సత్యసాయి ట్రస్ట్ భవనాలను అందించారని చెప్పారు. అయితే, హిందూపురం ఎమ్మెల్యే ఎన్నికల హామీ కారణంగా జిల్లా మార్పు ప్రయత్నం జరుగుతోందని రోపించారు. హిందూపురం కేంద్రంగా జిల్లా చేస్తే, కర్నాటక సరిహద్దుకు సమీపం కావడంతో అభివృద్ధి దిశకు ప్రతికూల ప్రభావం ఉంటుందని రత్నాకరం కొండమ రాజు హెచ్చరించారు. జిల్లా మార్పు జరిగితే, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, సవితమ్మ, సత్యకుమార్ యాదవ్, హిందూపురం ఎంపీ పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ జిల్లా మార్పు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### నాయీబ్రాహ్మణులకు రాజకీయంగా ప్రోత్సహించి..

# లబ్ధి చేకూర్చింది వైఎస్ జగన్..

### – వైసీపీ హయాంలో ప్రతి సెలూన్ షాప్ యజమానికి ప్రతి ఏటా రూ.10 వేలు ఇచ్చింది వాస్తవం కాదా..

### – అబద్ధాలు మాని.. వాస్తవాలు తెలుసుకోండి.. – టీడీపీ నాయకులకు శీన కౌంటర్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నాయీ బ్రాహ్మణులకు లబ్ధి చేకూర్చింది.. రాజకీయంగా ప్రోత్సహించింది వైఎస్ జగన్ అని, నాయీబ్రాహ్మణులను అక్కున చేర్చుకుంది మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనే విషయం మరిచారా.. అని వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి, ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులు (డిష్ శీన) పేర్కొన్నారు. బుధవారం సంఘం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నగరంలోని కొందరు టీడీపీ నాయకులు ఒక కార్యక్రమంలో నాయీబ్రాహ్మణులకు వైసీపీ ప్రభుత్వం ఏమీ చేయలేదని మాట్లాడారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి ఉన్నప్పుడు అనంతపురం నగరంలో ఉన్న నాయీబ్రాహ్మణులు ఎంత లబ్ధి పొందారో అడిగి తెలుసుకోవాలని టీడీపీ నాయకులకు సూచించారు. ప్రభుత్వ పథకాలతోపాటు సెలూన్ షాపులకు రూ.10 వేల చొప్పున నాయీ బ్రాహ్మణులకు అందజేసిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క నాయీబ్రాహ్మణుడ్కైనా లబ్ధి పొందారా.. రికార్డు చూపించగలరా ? అని సవాల్ విసిరారు. వైసీపీ హయాంలో నాయీబ్రాహ్మణులు లబ్ధి పొందినట్లు తాము రికార్డులు చూపించగల మన్నారు. ఏ ప్రభుత్వంలో మీరు లబ్ధి పొందారని ప్రతి నాయీబ్రా హ్మణుడి అడిగి చూడాలని సవాల్ విసిరారు. అబద్ధాలు మాని.. వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. నాయీబ్రాహ్మణులకు తాము అండగా ఉంటామని, వారికి పథకాలు దరి చేరేలా పోరాడుతామని ఎం.శ్రీనివాసులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వానికి నాయి బ్రాహ్మణుల కృతజతలు

### – 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై హర్షం



శింగనమల,మేజర్ న్యూస్ : నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్న కూటమి ప్రభుత్వానికి నాయిబ్రాహ్మణులు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.శింగనమల మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బెంగళూరు హెయిర్ సెలూన్ షాప్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ అర్హులైన నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ జీవో విడుదల చేయడంపై సీఎం చంద్రబాబు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ .సవితమ్మ, ఎమ్మెల్యే శ్రావణి శ్రీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గడిచిన ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడుతూ నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రి మండలి సభ్యులు ఆమోదం తెలిపారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ–%××% సర్వీస్ కింద 40,808 సెలూన్ షాపులు గుర్తింపు పొందాయన్నారు.ఈ షాపులన్నింటికీ నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందించనున్నట్లు వెల్లడించారు.దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచిన విషయాన్ని ఆదినారాయణ గుర్తు చేశారు.నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, వెంకటప్ప, నరసింహులు, ముని కుమార్, ఆయకట్టు ఛైర్మేన్ సత్యనారాయణ, అనిల్ కుమార్ యాదవ్, కాయల సురేష్ యాదవ్, జడేజా, శంకర్ నారాయణ, రేషన్ షాపు డీలర్లు మసూద్ వలి,శివయాదవ్, యూనిట్ ఇంచార్జ్ మునీంద్ర, శంకర్ గౌడ్ ,నన్నేసాబ్, తలారి నరేష్,నీలకంఠ,ఈశ్వరయ్య, నారాయణస్వామి, రంగనాయకులు,బాలకృష్ణ, రాజు, గురు ప్రసాద్, రామసుబ్బన్న, మునిరాజు, పిల్లు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

### – పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టిన తెదేపా నాయకులు

మడకశిర, మేజర్ న్యూస్: ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ గా లక్ష్మీనారాయణ దక్కడం పట్ల ఆ తెదేపా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తొలుతగా తెదేపా పార్టీ తరఫున మెళ వాయి ఎంపీటీసీగా, మండల కన్వీనర్ గా పనిచేసిన లక్ష్మీనారాయణ కు రాష్ట్ర స్థాయి పదవి లభించడం పట్ల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం స్థానిక పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు సర్కిల్ నుండి నాయకులు ర్యాలీని ప్రారంభించి , ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు నాయకులు భుజాలపై ఆయనను ఎత్తుకొని ఊరేగింపుగా తీసుకెళ్లి ఆయనపై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ సర్పంచ్ చంద్రప్ప,పట్టణ కన్వీనర్ నాగరాజు, అదేవిధంగా తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ స్థానానికి ఎంపిక చేయడం పట్ల వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వక్కలిగ కులస్తుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక్కలిగా సంఘం కార్పొరేషన్ చైర్మన్ ఏర్పడిన తర్వాత రెండవ వ్యక్తిగా ఎంపిక కావడం విశేషం ఈ నియోజకవర్గంలోని వక్కలిగా కులస్తులు అత్యధికంగా ఉండడం వల్ల చైర్మన్ పదవి ఈ నియోజకవర్గ కులస్తులకే దక్కుతుంది అన్న భావన ఉన్న నేపథ్యంలో నియోజకవర్గానికి దక్కడం పట్ల కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. .గత వైకాపా ప్రభుత్వంలో వక్కలిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా తొలిసారిగా నళిని రంగే గౌడ్ కు దక్కింది తాజాగా టిడిపి ప్రభుత్వంలోనూ లక్ష్మీనారాయణకు దక్కడంతో ఈ చైర్మన్ స్థానాన్ని అధిష్టించిన రెండవ వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ఫోటో గ్రాఫర్ మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం గ్రామీణ మండలం కక్కలపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ జయరాజు గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సుమారు 17 సంవత్సరాల నుండి ఫోటోగ్రఫీ వృత్తిని నిర్వహిస్తూ నివసించేవాడు.ఫోటోగ్రాఫర్ గా పని చేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. స్నేహశీలి, మృదు స్వభావి గల జయరాజు మృతి చెందడం ఫోటోగ్రాఫర్ల సంఘానికి తీరని లోటు. గత 20 రోజుల క్రితం ఆయనకు గుండెపోటు రావడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకువెళ్లారు. ఒకసారి స్టంట్ వేసి మరో వారం రోజుల తర్వాత రమ్మని డాక్టర్లు సూచించారు. అయితే ఇంతలోనే మరోసారి గుండెపోటు రావడంతో మరణించారు. మృతి చెందిన ఫోటోగ్రాఫర్ జయరాజుకు భార్య కూతురు కుమారుడు ఉన్నారు. అచ్యుత వీర జయచంద్ర హర్ష నాగ మోహన్ రెడ్డి.ఆయన మృతి పట్ల జిల్లాలోని జిల్లాలోని పలువురు ఫోటోగ్రాఫర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం ప్రకటించారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలిసిన రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ నూతన చైర్మన్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ గా నూతనంగా నియమితులైన గడిపూటి నారాయణ స్వామి బుధవారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా నారాయణస్వామిను పరిటాల సునీతమ్మ అభినందించారు. అనంతరం సునీతమ్మకు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెదిరింపులకు సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి

### – గతంలో ఎన్నడూ లేనివిధంగా భయాందోళనలో నగర ప్రజలు

### – పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, సూపర్ సిక్స్ హామీల అమలు కోసం పోరాటాలు ఉధృతం చేస్తాం

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే .రామకృష్ణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గతంలో ఎన్నడూ లేనివిధంగా అనంత నగరంలో ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులమంటూ సామాన్యుల ఆస్తుల భూ కబ్జాలు, బెదిరింపులు, రౌడీయిజం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ విమర్శించారు. బుధవారం అనంతపురంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ 1952 నుండి అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంతో మంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మహనీయులు గెలుపొందారని వారంతా అభివృద్ధి, ప్రజా సంక్షేమ అభివృద్ధి బాటలు వేశారని అయితే కూటమి ప్రభుత్వంలో గెలిచిన అనంతపురం ఎమ్మెల్యే బరితెగించారని కబ్జాలు,రౌడీయిజంకు పాల్పడుతుంటే పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ లు ఎక్కడున్నారని నిలదీశారు . సుపరిపాలన తొలి అడుగు అంటూ చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే తొలి ఏడాదిలోనే అనంతపురంలో కబ్జాలు దందాలు చేస్తుంటే ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అధికార పక్షానికి వంతుపాడి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఆరుగురు ఐపీఎస్ లు కేసులు ఎదుర్కొంటున్నారని డిజి ర్యాంకు ఆరు మంది అధికారులు జైలుకెళ్లడం బాధగా లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అధికార పక్షానికి వంతు పాడుతున్న ఐఏఎస్, ఐపీఎస్ లు జ్ఞానోదయం కలిగి చట్టానికి దగ్గరగా పనిచేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడు వైఖరిలో మార్పు రాకపోతే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు లోకల్, నాన్ లోకల్ అంటూ కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం బాధాకరమని దీనికి ముఖ్యమంత్రి , విద్యాశాఖ మంత్రి సమాదానం చెప్పాలన్నారు. పి4 పథకంతో పేదలను ధనవంతులుగా చేస్తా అంటూ చంద్రబాబు అభివృద్ధిని అటకెక్కించారని , బనకచర్ల పేరుతో రూ. 82 వేల కోట్లు అప్పు చేయడానికి సిద్ధమయ్యాడన్నారు.రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు 1995 నుంచి ముందుకు సాగడం లేదని వాటన్నింటిని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వాటిని పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై రామకృష్ణ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. అదేవిధంగా పోలవరం ఎత్తు తగ్గిస్తూ ముందుకు సాగడం భావం కాదన్నారు. పోలవరం ఎత్తు తగ్గడం వల్ల సాగు నీరు, విద్యుత్ సరఫరా తగ్గుతుందని ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టానికి గుర్తుంది రామకృష్ణ తెలిపారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీ భూములు, మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడంతో పాటు టూరిజాన్ని మొత్తం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి తీసుకెళుతున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నట్లు రామకృష్ణ తెలిపారు. మిట్టల్ కంపెనీకు ఎందుకు వంతు పాడుతున్నారని ప్రశ్నించారు. కరెంటు చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేయాలని, సూపర్ సిక్స్ పథకాలను వంద శాతం అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో సంక్షోభం లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.ఈ అంశాలన్నింటపైనా ఈ నెల 23–24 తేదీలలో ఒంగోలు పట్టణంలో జరిగే రాష్ట్ర ప్రతినిధుల మహాసభల్లో కూలంకషంగా చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ సభ్యులు అక్కినేని వనిజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జునలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి..

### – ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం కలెక్టరేట్ మెజర్ న్యూస్ : రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ,అనుబంధ అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, రీసర్వే డిటిలు, సంబంధిత అధికారులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్, ఇతర రెవెన్యూ సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కారం చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు బాధ్యతగా పనిచేయాలని, కిందిస్థాయి ఉద్యోగులతో కూడా పనిచేయించాలన్నారు. రీసర్వేకి సంబంధించి మూడో దశలో పెండింగ్ ఉన్న 250 గ్రామాల్లో ఈనెల 20వ తేదీ నాటికి గ్రామ సరిహద్దులు గుర్తింపు పూర్తిచేయాలని ఆదేశించారు. అదే గ్రామాల్లో ప్రభుత్వ భూముల గుర్తింపు నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు. రీసర్వేకి సంబంధించి వస్తున్న సిటిజన్ సర్వీసెస్ ను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. సివిల్ సప్లై అంశాలకు సంబంధించి వచ్చే 15వ తేదీలోపు 100 శాతం సరుకుల పంపిణీ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎఫ్.పి షాపుల తనిఖీని కూడా పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు.

## దొంగ పట్టాలతో బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

### – బాధితులతో కలిసి ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబుల రాజు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దొంగ పట్టాలతో అసలైన బాధితులను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జోల్లు ఓబులరాజు ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడుకు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మూర్తి, రాష్ట్ర అధికారి ప్రతినిధి కె.వి చలపతి ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి గ్రామం సర్వే నెం. 2 –47 ఉన్న మాల మహానాడు మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు కాలనీలో మాలలకు 2011లో పట్టాలు మంజూరు చేశారని, అయితే ఇప్పుడు 2018 లో దొంగ పట్టాలు పుట్టించుకొని ఎస్సీ మాల కులస్తులను బెదిరిస్తూ, ఆ స్థలాలను ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని అర్హులైన ఓసి, బిసి ,మైనార్టీలు, మాలలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జొల్లు ఓబుల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఏసు పాదం, తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులకు 200యూనిట్ల ఉచిత విద్యుత్‌పై హర్షం



కూడేరు,మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద నాగరాజు హెయిర్ సెలూన్ షాప్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం టిడిపి నాయి బ్రాహ్మణ సంక్షేమ సాధికారత కమిటీ సభ్యుడు నాగరాజు మాట్లాడుతూ... అర్హులైన నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ జీవో విడుదల చేయడంపై సీఎం చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గడిచిన ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడుతూ నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రి మండలి సభ్యులు ఆమోదం తెలిపారని తెలిపారు. నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట నంద,రాజు రామాంజనేయులు, ప్రసాద్ వెంకట రాముడు,సీనప్ప పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎని రెన్యువల్ చేయాలి

### తాసిల్దార్ శ్రీనివాసులకి వినతి అందించిన ఆర్డిటి అభిమాన సంఘం నాయకులు




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని ఆర్డిటి అభిమాన సంఘం నాయకులు నిరసన చేపట్టి మండల తాసిల్దార్ శ్రీనివాసులకు వినతి అందజేశారు... ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్టును ( ఆర్డిటి ) కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని కోరారు.. ఎంతోమందికి ఉపాధి కల్పించి, జిల్లాలో అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన ఆర్డిటికీ ఎంతో రుణపడి ఉన్నట్లు అభిమాన సంఘం నాయకులు తెలిపారు.. అంతేకాకుండా జిల్లాలో విద్యా వైద్యంతో పాటు గృహాల నిర్మాణం చేపట్టిన పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని లక్ష్యం, పేదల పక్షపాతిగా , ఆర్ డి టి సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఉపాధ్యాయులు కల్యం రంగనాథ్, అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు...

## ఆర్డిటి సేవలను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు గైకొనాలి

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: బుధవారం గుమ్మగట్ట మండలంలో సేవ్ ఆర్డిటి భాగంగా వివిధ గ్రామాల నుంచి ప్రజల స్వచ్ఛందంగా తరలివచ్చి తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఆర్ డి టి సేవలను తిరిగి కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే అనుమతిని మంజూరు చేసేలా చర్యలు గైకొనాలని ఆర్డిటి సంస్థ అభిమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మగట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించి, ఆర్డిటికి సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవింద్ మాట్లాడుతూ ఫెర్రర్ మతాలకు అతీతంగా చేస్తున్న స్వచ్ఛంద సేవలు సఫలీకృతమై కుటుంబ అభివృద్ధికి సామాజిక అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఆర్డిటి స్వచ్ఛంద కార్యక్రమాలలో కూడా సేవకు ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. తదుపరి బి టి పి హనుమంతు మాట్లాడుతూ హంగులకు ఆర్భాటాలకు కాకుండా చక్కనైన కార్యాచరణ ప్రణాళికతో హేతుబద్ధమైన స్వచ్ఛంద సేవలను అందించడం ఆర్ డి టి కే సాధ్యమని తెలిపారు. ఆర్డిటి అందించే ప్రతి సేవ అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రమాణికంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆర్డిటి సేవలను కొనసాగించేలా ప్రభుత్వాలు కూడా సానుకూలంగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తదుపరి ఆర్ డి టి సంస్థ నడపడుచున్న ఈ కార్యక్రమాన్ని వివిధ గ్రమల సీబీటీలు మల్లికార్జున మారెన్న, రవి, ప్రసాద్, రామంజి శాంతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో దేహదానం

అనంతపురం, మేజర్ న్యూస్ : సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మలానంద నగర్ కు చెందినటువంటి వడ్ల రాజమ్మ మృతదేహాన్ని వైద్య విద్యార్థులు పరీక్షల నిమిత్తమై అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు మృతదేహాన్ని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమె భర్త తాడిపత్రి వెంకట రెడ్డి అలియాస్ టి.వి రెడ్డి అధ్యక్షులు తెలుగు వెలుగు సాహితి సంస్థ వారు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా శంకర్ నాయక్ డా. ఎస్. షారోన్ సోనియకు అందచేసారు. వివరాల్లోకి వెళితే అనంతపురం కార్పోరేషన్ పరిదిలో నిర్మలానంద నగర్ కు చెందినా శ్రీమతి వడ్ల రాజమ్మ (62 సంవత్సరాలు) రిటైర్డ్ అంగన్వాడి టీచర్ సోమవారం మధ్య రాత్రి ఊపిరితిత్తుల ఇబ్బంది వలన శ్వాస తీసుకోవడానికి అవస్థ పడుతూ మృతి చెందినది. ఈ విషయాన్నీ ఆమె భర్త ప్రముఖ సామజిక వేత్త టి.వి రెడ్డి అధ్యక్షులు తెలుగు వెలుగు సాహితి సంస్థ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ కు సమాచారం ఇవ్వగా అప్పటికే టి.వి రెడ్డి తన శరీరాన్ని మెడికల్ కాలేజి కి ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. ఆయన తన భార్య శరీరాన్ని కూడా వైద్య కళాశాలకు అందించుటకు అంగీకారం తెలుపగా అందుకు సంబందించిన పూర్తి చేసిన ప్రభుత్వ వైద్యకళాశాలకు వారి ఇంటి నుండి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. షారోన్ సోనియ, డా శంకర్ నాయక్ ఫోరెన్సిక్ హెచ్.ఓ.డి మరియు డా.ఉమా మహేశ్వర రావు, అనాటమీ డిపార్టుమెంటు హెచ్.ఓ.డి లకు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, మృతిరాలి కుమార్తె సుజాత , హెడ్ నర్స్ పుట్టపర్తి హాస్పిటల్, మరియు కుటుంబ సభ్యులు అధికార లాంచనాలు పూర్తి చేసి అందచేసారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశంస



పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందచేసారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అవయవదానం, దేహదానం పై ప్రజలలో అవగాహనా పెంచాలని కాల్చడం, పూడ్చడం వలన ప్రయోజనం ఉండదని దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అందిస్తే ఎంతో మంది వైద్య విద్యార్థులకు పరిక్షలకు ఉపయోగపడుతుందని ఇప్పటి వరకు సాయి ట్రస్ట్ ద్వార 11 మంది పార్థివ శరీరాలను వైద్య కళాశాలకు అందించారని వందలాది మందితో మరణాంతరం నేత్రదానం చేపించారని అంతే కాకుండా ఎంతో మంది అనాథలకు అంతిమసంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఆమె కొనియడారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు, వైద్య కళాశాల సిబ్బంది, మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మృతిరాలికి వారి స్వగృహం వద్ద మానవత సంస్థ తరిమల అమర్నాథ్ రెడ్డి,గురునాథ్, సలీం,విజయ కుమార్,అల్తాఫ్,ఆశ్రయ కృష్ణ రెడ్డి, జూటూరు షరీఫ్,వివిధ స్వచ్ఛంద సంస్థల సాహితి సంస్థల ప్రతినిధులు ఆమె కు ఘనంగా నివాళులు అర్పించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్

తనకల్లు, మేజర్ న్యూస్ : సిపిఐ, వ్యవసాయ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో బుధవారం క్విట్ కార్పొరేట్ ఆందోళన ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దహ నం చేశారు. భారత%-% బ్రిటన్ మధ్య కుదిరిన వాణిజ్య, పెట్టుబడుల ఒప్పందాల కాపీలను కూడా నిప్పంటించి నిరసన తెలిపారు. సిపిఐ మండల కార్య దర్శి రెడ్డప్ప, కౌలు రైతుల జిల్లా కార్యదర్శి చౌడప్ప యాదవ్ మాట్లాడు తూ దేశ ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్లకు అప్ప గించే ఒప్పందాలు రైతుల జీవనోపాధిని దెబ్బ తీసేలా ఉన్నా యన్నారు. ప్రజలకు ఉపయోగము లేని ఈ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు, రైతులు, కూలీలు లతోపాటు ప్రజాసం ఘాలను కలుపుకొని ఉద్యమం బాట పడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ



మండల కన్వీనర్ రెడ్డప్ప, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్య క్షులు చౌడప్ప యాదవ్, సిపిఎం నాయకులు శివన్న, అన్నమయ్య జిల్లా రైతు సంఘం నాయ కులు అంజనప్ప, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు నిజాం, వేమన్న, ఆదినారాయణ, రమణ, శ్రీనివాసులు, వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక, కర్షక సమస్యలపై పోరాటం చేస్తాం

### - సిపిఎం జిల్లా మహాసభలో తీర్మానం




కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో సిపి ఎం 14వ జిల్లా మహా సభల సంద ర్భంగా రైతులు, కార్మి కులు, ప్రజలు ఎదు ర్కొం టున్న సమస్యల పైన మహాసభలో చేసిన తీర్మానాలను చేసినట్లు బుధవారం సిపిఎం కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావే శంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ ప్రకటిం చారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల ఎదుర్కొం టున్న సమస్యలు, గిట్టుబాటు ధర అంశం మహాసభలో చర్చిం చామన్నారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ బిల్లును తెచ్చి కార్మికుల హక్కులు కాల రాసిందన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపాలని డిమాండ్ చేసారు. మతోన్మా దానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తా మన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిం చాలని తీర్మానం చేసుకున్నామ న్నారు. వ్యవసాయ కార్మికు లకు పెండింగ్లో ఉన్న కూలి డబ్బులు ఇవ్వాలని,జాబ్ కార్డు ఉన్న ప్రతి కార్మికునికి పనులు కల్పించాలని, పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో కలిసి జిల్లా అభివృద్ధి కోసం పోరాటాల నిర్వహిస్తా మన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.ఎల్ నర సింహులు, జగన్మో హన్ పాల్గొన్నారు.

## స్థిరాస్తి వ్యాపారి గుండెపోటుతో మృతి



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిదిలో స్థిరాస్తి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నవీన్ కుమార్ రెడ్డి(45) బుదవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. స్వస్థలం లేపాక్షి మండలం పరిధిలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన నవీన్ కుమార్ రెడ్డి గుండె పోటుతో కొద్దిసేపటి క్రితం మృత్యు వాత పడి మృతి చెందారని తెలుసుకొన్న ఆయన ఆప్తమిత్రులు విచారం వ్యక్తం చేశారు. స్నేహశీలి ,సహృదయుడు మన మధ్య లేరని తెలిసిన వెంటనే స్థిరాస్తి వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు అంజనేయ రెడ్డి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో మృతుని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అంతే కాక ఆయన స్వగ్రామానికి వెళ్ళి భౌతిక కాయం పై పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించామని ఆంజనేయ రెడ్డి తో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం సంఘం సభ్యులు తెలిపారు. బాధా తప్త హృదయంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనసా వాచా కర్మణా కోరుచున్నామని హిందూపురం రియల్ ఎస్టేట్ విభాగం సభ్యులు పేర్కొన్నారు. మృతిని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం స్థిరాస్తి వ్యాపారం సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ప్రజలను కాపాడాల్సిన పోలీసులే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చిన అమాయక గిరిజన మహిళ పట్ల లైంగిక దాడులకు పాల్పడిన పట్నం ఎస్సై రాజశేఖర్ పై తక్షణం క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్నం ఎస్ఐ రాజశేఖర్ త నకు నచ్చిన సమ యాల్లో రాత్రి పగలు అనే తేడా లేకుండా వీడియో కాల్ చేయ మని చెప్పి గిరిజన మహిళను వేధిం చడం, అనంతపురం కు పని నిమిత్తం వచ్చిన గిరిజన మహిళ పట్ల తన బంధువులు ఉన్నారని కూడా చూడకుండా ఒక రౌడీ లాగా ప్రవర్తిం చి ఆమెను బలవం తంగా తన ప్రైవేట్ వాహనంఎక్కుతావా లేదా అని బెది రించడం ఏమిటంటే ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతులు ఉపాధి హామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని ఏంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటిసి సాడ్స్ స్వచ్ఛంద సంస్థ వారు డిఆర్పి దామోదర్, కోఆర్డినేటర్ రంగారెడ్డి, సిఓ దామోదర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఏంపీడీఓ మమతా దేవి,ఏపీఓ రామారావు,ఈఓఆర్డీ శైలజా రాణి,ఉపాధిహామి సిబ్బంది,ఏంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.భూ అభివృద్ధి,ఉపాధి హామీ పథకంలో ఎలా రైతులకు అనుసంధానం చేయవచ్చునో, భూసారాన్ని ఎలా పెంచవచ్చు,పంటలకు సంబంధించి పంట మార్పిడి విషయాలను తెలియజేశారు.నార్పల మండలంకు సంబంధించిన రైతులు, ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు,ఉద్యానవన పంటల రైతులకు జీవవైవిధ్యం, వాటర్ సైకిల్, ఆర్గానిక్ ఫార్మింగ్ ,పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛంద సంస్థ తరపున కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పట్టణంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



మడకశిర,,మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశం ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమం జరుపుకుంటున్న సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు ఆధ్వర్యంలో కూటమి నేతలు ఘనంగా హర్ గర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేఎన్ పురుషోత్తం, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, మడకశిర సింగల్ విండో ప్రెసిడెంట్ కన్నా. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నాగరాజు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు జాతీయ జెండా తో పట్టణంలో బైక్ ర్యాలీ ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని ప్రతి ఇంటిపైన జాతీయ పథకాలు ఎగరవేయాలని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బరాయుడు, జిల్లా టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి ధనుంజయ్. రాము. సీనియర్ నాయకులు ధర్మవరం సూర్యప్రకాష్, అనంత హరికృష్ణ, ఎస్ఎన్ హనుమంత, ఈశ్వర్ కాంతరాజు, మఠం లక్ష్మీనారాయణ, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

### – ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలంలోని వివిధ గ్రామాల పరిధిలోని హెచ్.ఎల్.సి., డిస్ట్రీబ్యూటర్ కాలువల పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు.వెంకటాపురం హెచ్ ఏల్సీ బ్రిడ్జి, బొందలవాడ ట్యాంక్ మీదుగా, బీ.పప్పూరు చిన్న చెరువు, దుగ్గుమర్రి చెరువు అనగా డిస్ట్రిబ్యూటరీ కాలువ 21 నుండి 28 డిస్ట్రిబ్యూటర్ కాలువల వరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.46 లక్షల రూపాయలతో చేపట్ట బోయే సాగునీటి కాలువల మరమ్మతులు పనులను ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సాగునీటి పారుదల కు హెచ్.ఎల్.సి. కాలువల్లో ఎలాంటి బండరాళు ,, వ్యర్థాలు, కంపచెట్లు, పిచ్చి మొక్కలు లేకుండా చేసి, నీరు సక్రమంగా పారేటట్లు చూడాలన్నారు. అంతేకాకుండా కాలువలు వెంబడి పరిశీలించి, లీకేజీ పడే ప్రాంతాలను గుర్తించి, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టలన్నారు. గేట్లు ఏవైనా తుప్పుపట్టి, పాడైన పరిస్థితి లో ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ప్రజలు కూడా



నీరు పారే కాలువల గట్లు ఏమైనా దెబ్బతింటే సంబంధించిన సిబ్బందికి సమాచారం అందించాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పంటలు పుష్కలంగా పండేలా సాగునీరు ప్రతి కయ్యకు అందించడం, రైతుల సంక్షేమమే ఆశయం గా పాలన సాగుతోందని తెలిపారు.

## మంగళగిరి జనవాణిలో అర్జీలు స్వీకరించిన టిసి వరుణ్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో బుధవారం నిర్వహించిన జనవాణిలో పలువురు తమ సమస్యల్ని తెలియజేశారు. వీరి నుంచి అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ టి.సి.వరుణ్ అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన నేతలు ప్రియా సౌజన్య, పొదిలి బాబూరావు, లీగల్ సెల్ ప్రతినిధులు రుద్ర మల్లికార్జున రావు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి డివిజన్ పరిధిలోని వ్యవసాయ కార్యాలయంలో ఆర్.ఎస్. కె సిబ్బందికి బుధవారం ప్రకృతి వ్యసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏడిఏ రవి, తాడపత్రి. ఎం. ఆంజినేయులు,పెద్దపపూరు, నార్పల పుట్లూరు, యల్లనూరు ఎంఏఓఎస్ మహిత కిరణ్,చెన్న వీరాస్వమి, కాత్యాని శ్ర,మధు కుమార్ మరియు నెట్టి కంట్టయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. కె సిబ్బందికి పీఎండ్స్ పంటలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు,కూరగాయలు, నూనె గింజలు ) తీసుకొని సీడ్ పెల్లెటైజేషన్ చేసి విత్తి చూపడం జరిగింది మరియు పిఎండిఎస్ యొక్క ఉపయోగాలు, ప్రయోజనాలు వివరించినట్లు తెలిపారు.సీడ్ పెల్లెటైజేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం తెలియజేయడం జరిగింది. ఘనజీవామృతం ద్రవజీవామృతంఘనజీవామృతం 200 కిలోల పచ్చి పేడ తీసుకొని ఆవు మూత్రం బెల్లం శెనగపిండి పుట్ట మట్టి కలిపి ముద్దలు చేసి చూపడం జరిగింది. 200 లీటర్ల ద్రవ జీవామృతం కూడా తయారు చేసి విధానాన్ని అవగాహన కల్పించారు. వేసిన నేలలో వచ్చిన మార్పులు మరియు మోడల్స్ వేయడం వల్ల వచ్చే



ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఏ డి ఏ రవి, ఏవో ఆంజనేయులు, టి. మాధవి. వై.దేవి. దేవేంద్రనాయుడు , ఈ. నారాయణస్వామి బాబయ్య. లక్ష్మీనారాయణ రెడ్డి. రెడ్డి రమేష్. వెంకట రాముడు ఏపీ సీ యన్ అఫ్ కేడర్స్ , ఎన్ ఎఫ్ ఐ లు. ఆర్ ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.